# ప్రజా వాయిస్

PRAJA VOICE ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 01 | సంచిక: 293 | ఎడిటర్: మేనం శ్యామ్ | మంగళవారం 05-05-2026 | పేజీలు: 10



## సిరా చుక్క

ప్రజా తీర్పు - ప్రజా చైతన్యం
పెరిగిన పోలింగ్,చైతన్యపు హోరు..
ఓటరు వేలిపై సిరా చుక్క,
నిరంకుశత్వానికి ముగింపు చుక్క..
ఓట్ల శాతం పెరిగే కొద్దీ, పాలకుల
గుండెల్లో వణుకు పుట్టెను..
ప్రజల్లో కలిగిన చైతన్యానికి,
అసహన ప్రభుత్వాలకు పాతాళపు
పిలుపు పలికేను..
ఉత్తరం,దక్షిణం అంటూ
విడదీసిన వారికి..
దిక్కులు తోచని స్థితి నేడు..
సనాతన ధర్మాన్ని హేళన చేస్తే,
ఓటమి సెగలు తప్పవని చాటిన
తీర్పు..విలువలని కాలరాసిన చోట,
ధర్మమే గెలిచి నిలిచిన వేళ..
కన్నకూతురిని కోల్పోయిన ఆ తల్లి
కన్నీటి చుక్క, ఒక అగ్నిపర్వతమై
పేలింది..మెడికల్ స్టూడెంట్ ఆర్తనాదం,
అధికార పీఠాలను కదిలించింది.
.సరిహద్దులతో ఆటాడితే,బెంగాలీ
వీరులు తరిమి కొట్టెదరని
నిరూపించెను..
నాడు న్యాయస్థానాలను ధిక్కరించిన
ప్రభుత్వానికి, ప్రజలే న్యాయమూర్తులై
తీర్పునిచ్చారు నేడు..డీఎంకే పతనం..
ప్రతిపక్ష హోదాకు కూడా ఆమడ
దూరం..ఉగ్రవాదానికి అడ్డాగా
మారిన చోట,పినరయి పాలనకు
చరమగీతం..ద్రవిడ రాజకీయాల
ముగింపుతో,కొత్త గాలి వీచింది..
'తమిళగ వెట్రి కళగం'(టీవీకే)కు
బ్రహ్మరథం పట్టిన జననేత్రం..
నవశకానికి నాంది పలికిన ఐదు
రాష్ట్రాల ప్రజలకు,కొత్త బాధ్యతలు
స్వీకరించబోతున్న,
సారథులకు,ప్రజాస్వామ్య స్ఫూర్తితో..
హృదయపూర్వక అభినందనలు..

రాగిపని బ్రహ్మచారి.
నల్గొండ

- అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రక విజయం!
- గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ వికసించిన కమలం
- బీజేపీ అంటేనే సుపరిపాలన
- కార్యకర్తల కళ్లలో వెలుగు చూశాను
- ప్రధాని మోదీ
- బెంగాల్ గడ్డపై శ్యాంప్రసాద్ ముఖర్జీ కల సాకారం
- అస్సాంలో మళ్లీ డబుల్ ఇంజిన్ సర్కార్
- పుదుచ్చేరిలో ఎన్డీయేకు పట్టం
- తమిళనాడులో సత్తా చాటిన విజయ్ టీవీకే
- కేరళలో యూడీఎఫ్‌కు మోదీ అభినందనలు.

# బెంగాల్‌లో కమల వికాసం



**న్యూఢిల్లీ, ప్రజా వాయిస్:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. పార్టీ విజయోత్సవ సంబరాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని కేంద్ర కార్యాలయానికి బెంగాలీ సంప్రదాయ ధోతిలో విచ్చేసిన ప్రధానికి అగ్రనేతలు, కార్యకర్తలు నీరాజనాలు పట్టారు.

### అభ్యుదయ బెంగాల్‌కు పునాది

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో జనసంఘ్ స్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కన్న కలలు ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చాయని పేర్కొన్నారు. "గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించింది.. కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం మాకు పుష్కలంగా లభించింది" అని భావోద్వేగానికి లోనయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మార్గదర్శకత్వంలో సాధించిన ఈ విజయం అద్భుతమని ప్రశంసించారు.

### దక్షిణాదిలోనూ జోరు.. విజయ్‌కు అభినందనలు

అస్సాంలో అభివృద్ధికి బాసటగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని, పుదుచ్చేరిలో ఎన్.రామస్వామి నేతృత్వంలోని సుపరిపాలనకు ప్రజలు మరోసారి పట్టం కట్టారని కొనియాడారు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధాని అభినందనలు తెలిపారు. ఇక తమిళనాడులో అనూహ్య ఫలితాలు సాధించిన విజయ్ నేతృత్వంలోని టీవీకే (TVK) పార్టీని మోదీ ప్రత్యేకంగా అభినందించడం విశేషం. తమిళ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### కార్యకర్తలే మా బలం

బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ తమకు అవకాశం ఇచ్చారని మోదీ చెప్పారు. దశాబ్దాలుగా పార్టీ ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన కార్యకర్తల వల్లే ఈ ఘనవిజయం సాధ్యమైందని కొనియాడారు. వికసిత భారత్ దిశగా అన్ని రాష్ట్రాల ప్రగతి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ప్రధాని పునరుద్ఘాటించారు.

## ఇది ప్రజా తీర్పు కాదు..
# పచ్చి లూటీ!

- బెంగాల్ ఫలితాలపై మమతా బెనర్జీ నిప్పులు
- బీజేపీ 100కు పైగా స్థానాలను దౌర్జన్యంగా లాక్కుంది
- ఎన్నికల కమిషన్ ఇప్పుడు 'బీజేపీ కమిషన్'గా మారి పోయింది
- దీదీ సంచలన ఆరోపణలు
- అధికార గర్వంతో, కేంద్ర బలగాల అండతో అక్రమాలకు పాల్పడ్డారు
- ఓటమితో భయపడం.. మళ్లీ పుంజుకుంటాం (Bounce Back) అని ధీమా
- 142 స్థానాల్లో గెలుపు..
- మరో 66 చోట్ల బీజేపీ ఆధిక్యం
- బెంగాల్ గడ్డపై కమల ప్రభంజనం.



**కోల్‌కతా, ప్రజా వాయిస్:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అధికార తృణమూల్ కాంగ్రెస్ (TMC) వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని నింపాయి. నాలుగో సారి అధికారం దక్కించుకోవాలని ఆశించిన మమతా బెనర్జీకి ఈ ఫలితాలు పెద్ద షాక్ ఇచ్చాయి. అయితే, ఈ ఓటమిపై స్పందించిన మమత.. ఇది ప్రజాస్వామ్యబద్ధంగా వచ్చిన గెలుపు కాదని, పూర్తిగా ఓట్ల 'లూటీ' అని ఆరోపించారు. కేంద్ర బలగాలను, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని బీజేపీ అనైతిక విజయాన్ని సాధించిందని

మిగతా 2లో

## బెంగాల్‌లో అరాచకాలకు అంతం

- చొరబాటుదారులకు దారులు మూసుకుపోయాయి!
- దేశమంతా బీజేపీ వైపే
- కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ ఉద్ఘాటన
- రాహుల్ గాంధీనే బీజేపీకి అసలైన 'బ్రాండ్ అంబాసిడర్'
- కేంద్రమంత్రి సెటైర్లు
- రేవంత్ రెడ్డి ఎక్కడికి వెళ్తే అక్కడ కాంగ్రెస్‌కు ఓటమే
- కేరళ ఫలితాలపై విశ్లేషణ
- పశ్చిమ బెంగాల్‌లో మార్పును ప్రజలే స్వయంగా ఆహ్వానించారు

2 లో

## తమిళనాడు తీర్పును
# శిరసావహిస్తాం

- ఆదర్శవంతమైన విపక్షంగా పనిచేస్తాం!
- ఓటమిపై తొలిసారి స్పందించిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్
- విజేతలకు అభినందనలు
- మా సిద్ధాంతాలే మాకు ముఖ్యం
- గెలుపోటములు సహజం
- నిరాశ చెందకుండా ముందుకు సాగుతాం
- ఐదేళ్ల సుపరిపాలనపై గర్వంగా ఉంది
- ఎక్స్ వేదికగా స్టాలిన్ భావోద్వేగం.



**చెన్నై, ప్రజా వాయిస్:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తొలిసారిగా స్పందించారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును తాము పూర్తిగా గౌరవిస్తున్నామని, ఎన్నికల్లో విజయం సాధించిన విజేతలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నామని సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. డీఎంకే కూటమి ఓటమిని అంగీకరిస్తూనే, భవిష్యత్ కార్యాచరణపై ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

### అభివృద్ధి పనులే మా ప్రచారం

గత ఐదేళ్ల డీఎంకే పాలనపై స్టాలిన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో అభివృద్ధి పనులు, విప్లవాత్మక సంక్షేమ పథకాలతో తమిళనాడు ఉన్నతికి పాటుపడ్డామని ఆయన గుర్తుచేశారు. తమ ప్రభుత్వం సాధించిన విజయాలనే ప్రధాన ప్రచార అస్త్రాలుగా చేసుకుని ఎన్నికల బరిలోకి దిగామని, అంతరాత్మ ప్రబోధానుసారం ప్రజల కోసమే పనిచేశామని వివరించారు. డీఎంకే సారథ్యంలోని కూటమికి మద్దతుగా నిలిచిన వారికి, ఇతర ఓటర్లకు కూడా

మిగతా 2లో

## తమిళనాడులో విజయ్ విశ్వరూపం

- 107 సీట్లతో టీవీకే ప్రభంజనం!
- తొలి అడుగులోనే అద్భుతం
- అతిపెద్ద పార్టీగా అవతరించిన తమిళగ వెట్రి కళగం
- సొంత నియోజకవర్గంలోనే సీఎం స్టాలిన్ ఓటమి
- పెరంబూర్, తిరుచ్చిలలో విజయ్ ఘనవిజయం
- మ్యాజిక్ ఫిగర్‌కు అడుగు దూరంలో దళపతి
- పొత్తుల లెక్కలపైనే సర్కార్ ఏర్పాటు
- విజయ్ గెలిచిన సీటు త్రిషకేనా?
- సోషల్ మీడియాలో ఏపీ పాలిటిక్స్‌తో పోలికలు
- డీఎంకే 74, అన్నా డీఎంకే 53
- కింగ్ మేకర్‌గా మారనున్న పళనిస్వామి?

2 లో

## భూముల విలువతో పాటే
# రిజిస్ట్రార్ల వసూళ్ల జోరు

- ఏసీబీ జాబితాలో టాప్-3!
- రెండేళ్లలో 15 మంది సబ్ రిజిస్ట్రార్ల అరెస్టు
- 52 కేసులు నమోదు
- రెవెన్యూ, పోలీసుల తర్వాత అవినీతిలో రిజిస్ట్రేషన్ల శాఖదే హవా
- వందల కోట్లలో అక్రమాస్తులు
- కిలోల కొద్దీ బంగారం, కుప్పల కొద్దీ నగదు
- హైదరాబాద్ చుట్టుపక్కలే 60 శాతం కేసులు
- పక్కదారి పడుతున్న ప్రభుత్వ ఆదాయం
- నిషేధిత జాబితా, కోర్టు వివాదాల్లోని భూములకు ముడుపులతో క్లియరెన్స్.

**హైదరాబాద్, ప్రజా వాయిస్:** రాష్ట్రంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతుంటే, అదే స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ల అవినీతి కూడా పడగవిప్పుతోంది. ఏసీబీ (ACB) గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో అత్యధికంగా అవినీతికి పాల్పడుతున్న శాఖల్లో రెవెన్యూ, పోలీసు శాఖల తర్వాత రిజిస్ట్రేషన్ల శాఖ మూడో స్థానంలో నిలవడం గమనార్హం. 2024 నుంచి 2026 ఏప్రిల్ వరకు కేవలం రెండున్నరేళ్ల కాలంలోనే సుమారు 15 మంది సబ్ రిజిస్ట్రార్లు ఏసీబీకి చిక్కగా, మొత్తం 52 కేసులు నమోదయ్యాయి.

### రికార్డు స్థాయిలో అక్రమాస్తులు

ఇటీవల వరంగల్‌లో

మిగతా 2లో

## గ్రామ కోఆప్షన్ సభ్యుల నియామకంపై సందిగ్ధత

- కాంగ్రెస్ కేడర్‌లో నిరాశ!
- కొలువుదీరిన పాలకవర్గాలు
- ఐదు నెలలు గడుస్తున్నా ఊసేలేని నియామకాలు
- బీఆర్ఎస్ తెచ్చిన విధానంపై కాంగ్రెస్ సర్కార్ పునరాలోచన?
- పదవుల కోసం ఆశగా ఎదురు చూస్తున్న అధికార పార్టీ నాయకులు
- ఒక్కో పంచాయతీకి ముగ్గురు
- జిల్లావ్యాప్తంగా వేలాది మందికి అవకాశం
- అభివృద్ధికి మార్గదర్శకులుగా ఉండాల్సిన పదవులు ఇప్పుడు ప్రశ్నార్థకం

2 లో

## పదేళ్ల సహజీవనం.. కత్తితో గొంతుకోసి అంతం!

- చింతల్‌లో ప్రియుడిని చంపిన మహిళ
- తల్లి, కొడుకు కలిసి ఘాతుకం
- మటన్ కొట్టే కత్తితో శివారెడ్డి గొంతు కోసి హత్య
- సంచిలో మూటగట్టి శవాన్ని తరలిస్తుండగా అడ్డంగా బుక్కైన వైనం
- వేధింపులే కారణమంటున్న నిందితులు
- అర్ధరాత్రి వేళ జీడిమెట్లలో కలకలం
- అమ్మను హింసిస్తున్నాడనే కోపంతోనే చంపేశాం
- కొడుకు సాయిరత్నం వాంగ్మూలం

2 లో

# బెంగాల్‌లో అరాచకాలకు అంతం



**కరీంనగర్, ప్రజా వాయిస్:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బెంగాల్ గడ్డపై ఇన్నాళ్లూ సాగిన అరాచకాలకు ఈ తీర్పుతో చరమగీతం పాడారని, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఇక దారులు పూర్తిగా మూసుకుపోయాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్‌లో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రజలందరూ బీజేపీ నాయకత్వాన్ని, సుపరిపాలనను కోరుకుంటున్నారని ఈ ఫలితాలు నిరూపించాయని ఉద్ఘాటించారు.

**రాహుల్ గాంధీపై సెటైర్లు..**
**రేవంత్ పై విమర్శలు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రానికి ప్రచారానికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమి తప్పడం లేదు" అని విమర్శించారు. బీజేపీకి అసలైన ప్రచారకర్త రాహుల్ గాంధీనేనంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాహుల్ ప్రచారం చేసిన చోటల్లా బీజేపీకి లాభం చేకూరుతోందని వ్యాఖ్యానించారు.

**కేరళ ఫలితాలపై క్లారిటీ**

కేరళలో కాంగ్రెస్ కూటమికి (UDF) లభించిన ఫలితాలపై స్పందిస్తూ.. అది కేవలం అక్కడి ఎల్డీఎఫ్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత వల్లేనని బండి సంజయ్ విశ్లేషించారు. అంతేకానీ రాహుల్ గాంధీ ప్రభావం అక్కడ ఏమీ లేదని కొట్టిపారేశారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించాలని ప్రజలు బలంగా కోరుకున్నారని, అందుకే చారిత్రక తీర్పునిచ్చారని చెప్పారు.

**కార్యకర్తల పోరాట ఫలితం**

బెంగాల్‌లో ఎన్నో హింసాత్మక ఘటనలు, దాడులు ఎదుర్కొని బీజేపీ కార్యకర్తలు పార్టీని నిలబెట్టారని, వారి త్యాగాల వల్లే ఈ విజయం సాధ్యమైందని సంజయ్ కొనియాడారు. బెంగాల్ అభివృద్ధి ఇక వేగవంతం అవుతుందని, మోదీ నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తమిళనాడు తీర్పును శిరసావహిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**సిద్ధాంతాలే ముఖ్యం.. ఓటమితో ఆగిపోం**

తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో ఘనవిజయాలను, చేదు ఓటములను చవిచూశానని స్టాలిన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. "గెలుపోటముల కంటే మా సిద్ధాంతాలు, విధానాలే మాకు ముఖ్యం. ఎలాంటి నిరాశనిస్పృహలకు లోనుకాకుండా డీఎంకే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఓటమి తమను కృంగదీయలేదని, మరింత పట్టుదలతో ప్రజల పక్షాన నిలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**నాడు ఆదర్శ పాలన..**
**నేడు ఆదర్శ విపక్షం**

ఇంతవరకూ ప్రజల కోసం ఒక ఆదర్శవంతమైన అధికార పార్టీగా సేవలందించిన డీఎంకే, ఇకపై బాధ్యతాయుతమైన విపక్షంగా తన పాత్రను పోషిస్తుందని స్టాలిన్ ప్రకటించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం అసెంబ్లీ లోపల, బయట పోరాటం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. డీఎంకే కేడర్ ధైర్యంగా ఉండాలని, ప్రజా సేవలో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# భూముల విలువతో పాటే రిజిస్ట్రార్ల వసూళ్ల జోరు

**మొదటి పేజీ తరువాయి**

ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు ఒకేసారి పట్టుబడటం సంచలనం సృష్టించింది. ఒకరి ఇంట్లో కిలోల కొద్దీ బంగారం లభ్యమవగా, మరొకరి వద్ద రూ. 50 లక్షల నగదు దొరికింది. ఇక రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని సబ్ రిజిస్ట్రార్ల అక్రమాస్తుల విలువ వందల కోట్ల రూపాయల్లో ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది. భూమి అసలు విలువను తక్కువ చేసి చూపి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, లంచాల రూపంలో జేబులు నింపుకుంటున్న ఘనులు ఈ శాఖలో ఎక్కువయ్యారు.

**నకిలీ పత్రాలకు 'మొహర్'..**
**నిషేధిత భూములకు రిజిస్ట్రేషన్**

ముడుపులు అందితే చాలు.. వివాదాల్లో ఉన్న భూములు సైతం రిజిస్ట్రేషన్ అయిపోతున్నాయి. గచ్చిబౌలిలో నకిలీ ఆస్ట్రేలియా పాస్‌పోర్టు, వీసా సృష్టించి రిజిస్ట్రేషన్ చేసిన వైనంపై ఈవోడబ్ల్యూ (EOW) పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్‌లో వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేయకూడదని తెలిసినా భారీగా లంచం తీసుకుని చేసిన అధికారిపై విచారణ జరుగుతోంది. వనస్థలిపురంలో పార్కు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన అధికారి, సరూర్‌నగర్‌లో కోర్టులోనే లంచం తీసుకున్నట్లు ఒప్పుకున్న అధికారి సస్పెండ్ అయ్యారు.

**హైదరాబాద్ శివార్లే లక్ష్యం**

రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసుల్లో 60 శాతం కేసులు హైదరాబాద్‌కు 50 కి.మీ. పరిధిలోనే ఉండటం గమనార్హం. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, గండిపేట, ఎల్బీనగర్ వంటి ప్రాంతాల్లో భూముల విలువ ఎక్కువగా ఉండటంతో ఇక్కడ



అక్రమ లేఅవుట్లు, నకిలీ డాక్యుమెంట్ల దందా జోరుగా సాగుతోంది. శంషాబాద్, పటాన్‌చెరువు, సంగారెడ్డి పరిధిలోనూ అక్రమ రిజిస్ట్రేషన్లపై కేసులు నమోదయ్యాయి.

**ధరణి సాకుతో వసూళ్లు**

నల్లగొండలో ధరణి సమస్యలను సాకుగా చూపి రైతుల నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్న ఫిర్యాదులపై ఏసీబీ దాడులు చేసింది. ఖమ్మంలో డాక్యుమెంట్ రైటర్లు, మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 40కి పైగా కార్యాలయాలపై ఏసీబీ, విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అవినీతి తిమింగలాల గుట్టు రట్టు చేస్తున్నారు.

# ఇది ప్రజా తీర్పు కాదు.. పచ్చి లూటీ!

ఆమె మండిపడ్డారు.

**బీజేపీ కమిషన్‌గా ఎన్నికల సంఘం?**

ఫలితాల సరళిని బట్టి మమతా బెనర్జీ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పని చేస్తోందని, సుమారు 100కు పైగా స్థానాలను బీజేపీ లూటీ చేసిందని ఆమె ఆరోపించారు. దీనిపై తాము చేసిన ఏ ఫిర్యాదును అధికారులు పట్టించుకోలేదని, కేంద్ర మంత్రుల కనుసన్నల్లోనే ఈ అక్రమాలు జరిగాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బెంగాల్ ప్రజల ఓటమి కాదని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు.

**తిరిగి వస్తాం..**
**పోరాటం ఆపబోం!**

ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, తృణమూల్ కాంగ్రెస్ మళ్లీ బలంగా పుంజుకుంటుందని (Bounce Back) మమత ఆశాభావం వ్యక్తం చేశారు. "బీజేపీ చేసిన అక్రమాలకు వ్యతిరేకంగా మా పోరాటం ఆగదు. ప్రజల పక్షాన నిలిచి మళ్లీ మా సత్తా చాటుతాం" అని స్పష్టం చేశారు. కేడర్ ఆందోళన చెందవద్దని, సిద్ధాంతపరమైన పోరాటం కొనసాగుతుందని పిలుపునిచ్చారు

**బెంగాల్‌లో**
**కమల ప్రభంజనం**

మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అసాధారణ విజయం దిశగా దూసుకుపోతోంది. తాజా లెక్కల ప్రకారం బీజేపీ ఇప్పటికే 142 స్థానాల్లో ఘనవిజయం సాధించగా, మరో 66 స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. ఈ చారిత్రక విజయంపై ఢిల్లీలో స్పందించిన ప్రధాని మోదీ.. గతంలో తాను చెప్పినట్లుగానే గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందని వ్యాఖ్యానించారు. బెంగాల్ గడ్డపై నూతన అధ్యాయం మొదలైందని పార్టీ వర్గాలు సంబరాలు జరుపుకుంటున్నాయి.

# తమిళనాడులో విజయ్ విశ్వరూపం

**చెన్నై, ప్రజా వాయిస్:** తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ఆరంభమైంది. వెండితెరపై దళపతిగా వెలిగిన విజయ్, ఇప్పుడు రాజకీయ క్షేత్రంలోనూ తన సత్తా చాటారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే (TVK) 107 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్రంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. అధికార డీఎంకే కోటలను బద్దలు కొడుతూ విజయ్ సునామీ సృష్టించడంతో దశాబ్దాల ద్రవిడ రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి.



**స్టాలిన్ ఓటమి..**
**విజయ్ రెండింటా విజయం**

ఈ ఎన్నికల్లో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సొంత నియోజకవర్గం నుంచి టీవీకే అభ్యర్థి చేతిలో ఓడిపోవడం. మరోవైపు, రెండు చోట్ల (పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్) పోటీ చేసిన విజయ్ రెండింటా ఘనవిజయం సాధించి తన రాజకీయ బలాన్ని నిరూపించుకున్నారు. అధికారం చేపట్టడానికి అవసరమైన 118 స్థానాలకు టీవీకే కేవలం 9 అడుగుల దూరంలో నిలిచింది. డీఎంకే 74 స్థానాలకే పరిమితం కాగా, అన్నా డీఎంకే కూటమి 53 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.

**త్రిషకు బంపర్ ఆఫర్?**

విజయ్ రెండు చోట్ల గెలవడంతో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఆ ఖాళీ అయ్యే సీటును సినీ నటి త్రిషకు కేటాయిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. టీవీకే గెలుపు కోసం తెర వెనుక త్రిష కీలక పాత్ర పోషించారని, నేడు ఆమె పుట్టినరోజు కావడం.. అదే రోజు విజయ్ విజయం సాధించడంతో ఆమె స్వయంగా కలిసి అభినందనలు తెలిపారు.

**సోషల్ మీడియాలో**
**చిరంజీవి, పవన్ లెక్కలు**

విజయ్ అద్భుత విజయంపై సోషల్ మీడియాలో ఏపీ రాజకీయాలతో పోలికలు మొదలయ్యాయి. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పెట్టి రెండు చోట్ల పోటీ చేస్తే ఒకచోట గెలిచి, మరోచోట ఓడిపోయారు. 2019లో పవన్ కళ్యాణ్ జనసేన నుంచి రెండు చోట్ల పోటీ చేసి రెండింటా ఓటమి చవిచూశారు. కానీ విజయ్ తొలి ప్రయత్నంలోనే రెండు చోట్ల గెలవడమే కాకుండా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థాయికి చేరడంపై నెటిజన్లు ఆసక్తికర చర్చ జరుపుతున్నారు.

**ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ**

ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో పొత్తులు కీలకంగా మారాయి. అన్నా డీఎంకే మద్దతుతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తారనే ప్రచారం సాగుతోంది. విజయ్ తండ్రి ఎస్.ఏ. చంద్రశేఖర్ ఇప్పటికే కాంగ్రెస్‌కు రిక్వెస్ట్ పంపినట్లు వార్తలు వస్తున్నా, అన్నా డీఎంకే మద్దతే టీవీకేకు ప్రధాన బలం కానుంది. తమిళనాడు తదుపరి ముఖ్యమంత్రిగా విజయ్ పట్టాభిషేకం ఎప్పుడు జరుగుతుందా అని అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

# గ్రామ కోఆప్షన్ సభ్యుల నియామకంపై సందిగ్ధత

**హైదరాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రజా వాయిస్:** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో కోఆప్షన్ సభ్యుల నియామకం ఎప్పుడు జరుగుతుందనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. పంచాయతీ ఎన్నికలు ముగిసి, పాలకవర్గాలు కొలువుదీరి ఐదు నెలలు కావస్తున్నా.. కోఆప్షన్ సభ్యుల ఊసే లేకపోవడంతో అటు గ్రామాభివృద్ధి, ఇటు రాజకీయ ఆశావహుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని కొనసాగించాలా? వద్దా? అనే సందిగ్ధంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు చర్చ జరుగుతోంది.

**గ్రామ పాలనలో కీలక పాత్ర**

2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. గ్రామ పాలనను మరింత మెరుగుపరచడానికి ప్రతి పంచాయతీకి ముగ్గురు కోఆప్షన్ సభ్యులను నియమించే విధానాన్ని గత ప్రభుత్వం తెచ్చింది. వీరికి వార్డు సభ్యులతో సమానమైన హోదా, ప్రొటోకాల్ ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, దాతలు లేదా ఎన్ఆర్ఐలను ఈ పదవులకు ఎంపిక చేయాల్సి ఉంటుంది. గ్రామాభివృద్ధికి సలహాలివ్వడం, విరాళాలు సేకరించడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వీరు కీలక పాత్ర పోషిస్తారు.

**పదవులపై కన్నేసిన**
**కాంగ్రెస్ శ్రేణులు**

జిల్లాలో మొత్తం 335 గ్రామ పంచాయతీలు ఉండగా, ఒక్కో పంచాయతీకి ముగ్గురు చొప్పున మొత్తం 1,005 మందికి అవకాశం లభిస్తుంది. అధికార పార్టీలో ఉంటూ ఎన్నికల కోసం కష్టపడిన తమకు ఈ పదవులు దక్కుతాయని కాంగ్రెస్ నాయకులు ఆశలు పెట్టుకున్నారు. కానీ, నెల రోజుల్లో జరగాల్సిన ఈ నియామకాలపై ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో కేడర్‌లో నైరాశ్యం అలుముకుంది.

**పాలనలో స్తబ్దత..**
**నిధుల సమీకరణే లక్ష్యం**

గ్రామ కోఆప్షన్ సభ్యులు సర్పంచ్‌తో కలిసి ఎంపీపీలు, ఎమ్మెల్యేలు, మంత్రుల నుంచి నిధులు రాబట్టడంలో చొరవ చూపాలి. ముఖ్యంగా పాఠశాలల సమస్యల పరిష్కారం, వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వీరు వారధిగా ఉండాలి. అయితే, గతంలో ఎమ్మెల్యేల అనుచరులకే ఈ పదవులు ఇచ్చారనే విమర్శలు ఉండగా.. ఇప్పుడు అసలు నియామకాలే జరగకపోవడం గమనార్హం

**ప్రభుత్వం**
**ఏం చేయబోతోంది?**

గత ప్రభుత్వం అమలు చేసిన పాత విధానాన్ని పక్కన పెట్టి, కొత్త మార్గదర్శకాలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందా? లేక ఈ పదవులనే రద్దు చేయాలనుకుంటుందా? అన్నది తేలాల్సి ఉంది. పంచాయతీ పాలకవర్గాలకు పూర్తిస్థాయి బలం రావాలంటే కోఆప్షన్ సభ్యుల నియామకం తక్షణమే చేపట్టాలని క్షేత్రస్థాయి నుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి.

# రైతును చచ్చే వరకు వేధిస్తున్న కాంగ్రెస్

- **శనగ పంట వచ్చి నెలైనా కొనుగోళ్లు సున్నా**
- **రైతు భరోసా ఊసేలేదు**
- **ధాన్యం కొనుగోళ్లలో భారీ కుంభకోణం**
- **దళారుల కోసమే ఈ జాప్యం?**
- **సివిల్ సప్లై కార్పొరేషన్‌లో స్కామ్ వల్లే నత్తనడకన కొనుగోళ్లు.**
- **కొనుగోలు కేంద్రాల్లో మరణాలు ప్రభుత్వ హత్యలే**
- **సంగారెడ్డి పర్యటనలో కేటీఆర్ ఆగ్రహం**
- **వారం రోజుల్లో కొనుగోళ్లు మొదలవ్వాలి**
- **లేదంటే తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి.**

**సదాశివపేట (సంగారెడ్డి), ప్రజా వాయిస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగాన్ని చావు అంచులకు తీసుకెళ్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన, రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పంట చేతికొచ్చి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కనీసం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసీఆర్ పాలనలో రైతు బంధు..**
**ఇప్పుడు రైతు బదులు కన్నీరు!**

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు నిధులను ఠంచన్‌గా రైతుల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. కానీ నేడు రైతు భరోసా ఇప్పటి వరకు ఎవరికీ అందలేదని విమర్శించారు. "రాష్ట్రంలో 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా, కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నులనే కొనుగోలు చేశారు. మిగిలిన పంటను దళారులకు తక్కువ ధరకు అమ్ముకునేలా ప్రభుత్వం కుట్ర చేస్తోంది" అని కుండబద్దలు కొట్టారు.

**సివిల్ సప్లై కార్పొరేషన్‌లో**
**భారీ కుంభకోణం?**

ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగడం వెనుక సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన భారీ కుంభకోణమే కారణమని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్, భూముల కొనుగోళ్లపై ఉన్న శ్రద్ధ.. ఎండలో ఎండుతూ, వడదెబ్బతో చనిపోతున్న రైతులపై లేదని ధ్వజమెత్తారు. ఇటీవల కొనుగోలు కేంద్రాల్లో గౌరయ్య, వెంకయ్య అనే రైతులు మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**వారంలోగా కొనుగోలు**
**చేయకుంటే ఆందోళనలు**

మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖను ప్రస్తావిస్తూ.. ప్రభుత్వంలోని మంత్రులకే రైతుల కష్టాలు తెలుస్తున్నా సీఎం పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. రాబోయే వారం రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ధైర్యం చెబుతామని ప్రకటించారు. వెంటనే కొనుగోళ్లు చేపట్టకపోతే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టి, ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం ఆపేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పదేళ్ల సహజీవనం.. కత్తితో గొంతుకోసి అంతం!

**జీడిమెట్ల, ప్రజా వాయిస్:** నగరంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి చింతల్ అంబేద్కర్‌నగర్‌లో అతికిరాతకమైన హత్య ఒకటి వెలుగుచూసింది. గత పదేళ్లుగా తనతో కలిసి ఉంటున్న ప్రియుడిని, ఓ మహిళ తన కుమారుడితో కలిసి మటన్ కొట్టే కత్తితో గొంతుకోసి చంపేసింది. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.

**వేధింపులు భరించలేకే స్కెచ్?**

పోలీసుల కథనం ప్రకారం.. అరుణ (35) అనే మహిళ గత పదేళ్లుగా శివారెడ్డి (40) అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. వీరితో పాటే అరుణ కుమారుడు సాయిరత్నం (19) కూడా నివసిస్తున్నాడు. అయితే, గత కొంత కాలంగా శివారెడ్డి తన తల్లి అరుణను శారీరకంగా, మానసిక వేధింపులకు గురిచేస్తున్నాడని కుమారుడు ఆగ్రహంతో ఉన్నాడు.



శివారెడ్డి వేధింపుల నుంచి శాశ్వతంగా విముక్తి పొందాలని తల్లికొడుకులు పథకం రచించారు.

**సంచిలో శవంతో దొరికిపోయారు!**

అర్ధరాత్రి సమయంలో శివారెడ్డి గాఢనిద్రలో ఉండగా, ఇంట్లో ఉన్న మటన్ కొట్టే కత్తితో అరుణ, సాయిరత్నం కలిసి అతడి గొంతు కోశారు. రక్తపు మడుగులో శివారెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు మృతదేహాన్ని ఒక పెద్ద సంచిలో మూటగట్టి అర్ధరాత్రి వేళ ఇంటి నుంచి బయటకు తరలిస్తుండగా, పెట్రోలింగ్ చేస్తున్న జీడిమెట్ల పోలీసులు వారిని గుర్తించి అడ్డుకున్నారు. నిందితుల ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో సంచిని తనిఖీ చేయగా, లోపల శవం చూసి పోలీసులు షాక్ తిన్నారు.

కటకటాల్లో నిందితులు

పోలీసులు వెంటనే నిందితులు అరుణ, సాయిరత్నంలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. శివారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. "నా అమ్మను నిత్యం కొడుతూ వేధించేవాడు.. అందుకే అంతం చేశాం" అని నిందితులు విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పదేళ్ల అనుబంధం ఇలా రక్తపాతంతో ముగియడంపై అంబేద్కర్‌నగర్ వాసులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# గ్యాస్ కోసం రోడ్డెక్కిన జనం

- **తెల్లవార్లూ క్యూలైన్లలోనే పడిగాపులు!**
- **మహబూబాబాద్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత**
- **ఏజెన్సీల వద్ద భారీ క్యూలు**
- **అర్ధరాత్రి నుంచే రోడ్లపై మహిళల నిరీక్షణ**
- **స్టాక్ అయిపోవడంతో లబ్ధిదారుల ఆగ్రహం**
- **ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో**
- **పోలీసుల హామీతో సద్దుమణిగిన ఉద్రిక్తత**
- **అదనంగా నిల్వ చేసుకోవద్దు**
- **బుక్ చేసుకున్న 48 గంటల్లో ఇంటికే సిలిండర్**
- **అధికారుల విజ్ఞప్తి.**

**మహబూబాబాద్, ప్రజా వాయిస్:** రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత సామాన్య ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి నర్సింహులపేట మండల కేంద్రంలో సిలిండర్ల కోసం లబ్ధిదారులు పడుతున్న అగచాట్లు వర్ణనాతీతంగా మారాయి. గ్యాస్ వస్తుందన్న సమాచారంతో శనివారం అర్ధరాత్రి నుంచే మహిళలు, వృద్ధులు ఏజెన్సీల ముందు క్యూ కట్టారు. తెల్లవార్లూ రోడ్లపైనే పడుకుని నిరీక్షించినా, అందరికీ సిలిండర్లు అందకపోవడంతో ప్రజలు రోడ్డెక్కారు.

**పోలీసుల ఆధ్వర్యంలో పంపిణీ.. ఆపై రచ్చ!**

ఆదివారం ఉదయం మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీకి సుమారు 320 సిలిండర్లు చేరుకున్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో పోలీసులు దగ్గరుండి పంపిణీ చేయించారు. అయితే, సిలిండర్ల సంఖ్య తక్కువగా ఉండటం, క్యూలైన్లో వేల సంఖ్యలో లబ్ధిదారులు ఉండటంతో నిమిషాల్లోనే స్టాక్ అయిపోయింది. క్యూలో నిలబడి నిరాశ చెందిన లబ్ధిదారులు ఒక్కసారిగా ఆగ్రహానికి లోనయ్యారు. ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపైకి చేరుకుని బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

**భయపడొద్దు..**
**ఇంటికే పంపిస్తాం: అధికారులు**

రాస్తారోకో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ప్రతి ఒక్కరికీ గ్యాస్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ప్రజలు శాంతించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందిస్తూ.. కేంద్రం నుంచి తగినన్ని సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, కొరత ఉందన్న పుకార్లను నమ్మి ప్రజలు అదనంగా ఇంట్లో నిల్వ చేసుకోవద్దని కోరారు. ఫోన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి రెండు రోజుల్లోనే ఇంటి వద్దకు సిలిండర్ చేరుస్తుందని, ఏజెన్సీల వద్దకు వచ్చి ఇబ్బందులు పడొద్దని విజ్ఞప్తి చేశారు.



# మండల వ్యాప్తంగా రైతు వారోత్సవం

- భూసార పరీక్షలతో రైతుకు మేలు
- మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్

**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అన్ని రైతు వేదికలలో సోమవారం ప్రారంభించడం జరిగింది. మండల పరిధి పడమట నర్సాపురం రైతు వేదికలో జరిగిన రైతు వారోత్సవంలో మండల వ్యవసాయ శాఖ అధికారి దీపక్ ఆనంద్ పాల్గొని మాట్లాడారు. మే 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవం నిర్వహించబడు తుందని తెలిపారు. రైతు వారోత్సవం మొదటిరోజు భూసార పరీక్షలు వాటి ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. భూసార పరీక్షలతో రైతుకు మేలు జరుగుతుందని అన్నారు. తద్వారా భూమికి కావలసిన సూక్ష్మ పోషకాలతో పాటు, ఎరువుల వినియోగం కూడా తగ్గుతుందని అన్నారు. అనవసరపు ఎరువులను తగ్గించి అవసరమైన పోషకాలను అందించే వీలుంటుందని, తద్వారా రైతుకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. రైతులు తమ పంట పొలాలలో మట్టి నమూనా సేకరించే సమయంలో గేట్ల వెంబడి మట్టిని, చెట్ల నీడలో ఉన్న మట్టిని, సేంద్రియ ఎరువు వేసిన ప్రాంతంలో మట్టిని సేకరించకూడదని తెలిపారు. మట్టి నమూనా సేకరించే పద్ధతిని రైతులకు ప్రత్యక్షంగా చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి, ఏఈఓ గోపికృష్ణ తోపాటు, రైతులు లేళ్ళ అప్పిరెడ్డి, తెల్లబోయిన మల్లికార్జున రావు, మువ్వ శ్రీనివాసరావు, జెల్లా సురేష్, సంగం చిన్నరాజు, వెలగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ధర్మన్ విద్యుత్ విషం చిమ్ముతుంది బాబోయ్

- ప్రభావిత సాంబాయిగూడెం గ్రామం పై ఎగిసిపడిన బూడిద
- నిత్యవసర సరుకులపై బూడిద చేరడంతో మహిళల ఆగ్రహం
- తెలంగాణ కాలుష్య మండలి స్పందించాలి అంటూ గ్రామస్తుల వినతి



**ప్రజా వాయిస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భద్రాద్రి ధర్మన్ విద్యుత్ ప్లాంట్ నేడు ప్రభావిత గ్రామాలపై విషం చిమ్ముతుంది బాబోయ్ అంటూ స్థానిక ప్రభావిత గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో 2015 నాడు నిర్మాణ పనులు మొదలుపెట్టిన జెన్కో సంస్థ ఎట్టకేలకు 2020 నాటికి పూర్తి చేసింది. గత ప్రభుత్వం ఈ విద్యుత్ ప్లాంట్ లో కాలం చెల్లిన క్రిటికల్, టెక్నాలజీ వాడడంతో భద్రాద్రి ధర్మ విద్యుత్ కేంద్రానికి 15 సంవత్సరాల తర్వాత రావలసిన సమస్యలు ఎదురయ్యే అవకాశాలు వస్తాయని నిపుణులు హెచ్చరించిన ఫలితం దక్కకపోవడం గమనార్హం? ఈ సబ్ క్రిటికల్ టెక్నాలజీ వల్ల కాలుష్యం ఎక్కువ విడుదల కావడంతో ధర్మల్ విద్యుత్ కేంద్ర ప్రభావిత ప్రాంతాలు విష కోరల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రారంభంలోనే ఆందోళన చేసిన పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. నేడు ప్రజల జీవనానికి యమపాశంగానే మారాయి. అంటూ సాంబాయిగూడెం ప్రజలు తెలపడం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో జీవించే ప్రజలు ఫ్లయర్స్ సమస్యను ఎదురుకోవలసిన పరిస్థితి నేడు రావడం వలన. పీల్చేగాలి, త్రాగే నీరు కలుషితం అవడంతో, ప్రభావిత గ్రామాల ప్రజలు శ్వాస కోశ, మూత్రపిండాల వ్యాధులు, బారిన పడుతున్నట్లు తెలుస్తుంది, ధర్మల్ విద్యుత్ కేంద్రంలో నుంచి వెలువడే వ్యర్ధాలలో బూడిద అత్యంత ప్రమాదకరమైనదని నిపుణులు హెచ్చరిస్తుంటే, ప్రమాదకరమైన యాష్ బూడిద నేడు గాలిలో కలుస్తమై గ్రామాలపై రావడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. దేశంలో బొగ్గుతో నడిచే విద్యుత్ కేంద్రాలల్లో ఏట సుమారు 258 మిలియన్ మెట్రిక్ టన్నుల బూడిద ఉత్పత్తి అవుతుందని నిపుణులు తెలుపుతున్నారు. ఇందులో 78 శాతం బూడిదను సిమెంట్ సిరామిక్ వంటి పరిసరాలు ఉపయోగిస్తుంటారు. మిగిలిన యాష్ పండ్లలో మిగిలిపోయి ఉంటుంది అనే సమాచారం. అందులో భాగంగానే ఈ ప్రమాదకరమైన బూడిద, ఒకపక్క నీటిలో కలుషితం కావడమే కాక మరోపక్క గాలిలో కలుషితమై గ్రామాల పైకి రావడంతో దాని ప్రభావం ప్రజా జీవనానికి యమ పాశంగానే మారడం ,జీవరాశులు కనుమరుగు అయ్యే అవకాశాలు ఉన్నాయని మేధావి వర్గం హెచ్చరిస్తుంది.

**ప్రభావిత గ్రామాలకు అందని ద్రాక్షగా మారిన సి ఎస్ ఆర్ నిధులు**

.... మణుగూరు మండలం చిక్కుడు గుంట గ్రామ సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భద్రాద్రి ధర్మల్ విద్యుత్ కేంద్రం. ఒకపక్క గోదావరి నది నీటిని కలుషితం చేస్తూనే మరోపక్క గాలిలో ప్రమాదకరమైన బూడిదే విడుదల చెయ్యడం వలన గాలి కలుషితమై ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ప్రభావిత గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.2020 నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైన భద్రాద్రి ధర్మం విద్యుత్ కేంద్రం ప్రభావిత గ్రామాలకు మౌలిక సదుపాయాలు అందించడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలుస్తుంది. ధర్మల్ విద్యుత్ కేంద్ర జెన్కో అధికారులు మేము కలెక్టర్ కార్యాలయానికి దాదాపు 21 కోట్ల రూపాయలు నిధులు అందించినట్లు తెలిపినప్పటికీ. ప్రభావిత గ్రామాలకు మౌలిక సదుపాయాలు కనిపించకపోవడం. ప్రభావిత గ్రామాలు నేటికీ అంధకారంలోనే ఉన్నాయ్ అంటూ పరిసర ప్రాంత గ్రామాలు తెలపడం, గమనార్హం?

**పర్యావరణ కాలుష్య మండలి స్పందించాలి అంటూ గ్రామాల ప్రజల వినతి**

బొగ్గుతో నడిచే భద్రాద్రి ధర్మల్ విద్యుత్ కేంద్రం ప్రమాదకరమైన బూడిద గోదావరి నదిలోకి వదులుతున్నట్లు ఇప్పటికే అనేక మంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, అయితే ఆదివారం రోజు, బీభత్సమైన గాలి దుమ్ము రావడంతో, ప్రమాదకరమైన యాష్ బూడిద, సాంబాయిగూడెం గ్రామం పై గుప్పున లేచింది. దాంతో గాలిలో కలుస్తమైన బూడిద, త్రాగు నీరులోకి నిత్యవసర సరుకుల పైకి చేరడంతో. సాంబాయిగూడెం గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు స్పందించి, మా ప్రాణాలకు రక్షణ కల్పించాలి అంటూ వేడుకుంటున్నారు. మరి ఇప్పటికైనా తెలంగాణ కాలుష్య నియంత్రణ బోటు స్పందిస్తుందా లేదంటే మౌనం పాటిస్తుందా అనేది వేచి చూడాలి మరి...



# జర్నలిస్టులు సమస్యలను కాదు సమాజ సేవలో ముందుండాలి

- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** జర్నలిస్టులు సమస్యలను వెలికి తీయడమే కాదు... వాటి పరిష్కారం కోసం ఎంత కృషి చేస్తారో.. అదే స్థాయిలో సమజ సేవలో జర్నలిస్టులు ముందు ఉండాలని పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన పుల్కల్ లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తాసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ప్రజా సమస్యలను, అధికారులు తప్పిదాలను, రాజకీయ నాయకుల కార్యక్రమాలను రాసే జర్నలిస్టులు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల దహనం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఎందుకంటే మండుటెండల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు త్రాగేందుకు నీతి వసతి లేని పరిస్థితిలో పుల్కల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అంటూ... ఇందుకు తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకట్ రెడ్డి, మీ ఓ శంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మున్నూరు పాటిల్ తో పాటు మాజీ అజిత్ అధ్యక్షులు చివరితం తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ఒకరికి 20 ఏండ్ల జైలు శిక్ష

- 10 వేలు జరిమానా, బాధితురాలికి రూ.2 లక్షల పరిహారం
- డీఎల్ఎస్ ద్వారాఇవ్వాలని కోర్టు ఉత్తర్వు



**ప్రజా వాయిస్ బెల్లంపల్లి టౌన్** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణములోఆరెండ్ల మైనర్ బాలికపై ఓ యువకుడు చేసిన నేరం రుజువై పోక్సో కేసులో 20 ఏండ్ల జైలు శిక్షకు గురయ్యాడు. రూ. 10 వేలు జరిమానా,బాధితురాలికి రూ.2 లక్షల పరిహారం డీఎల్ఎస్ ద్వారా ఇవ్వాలని కోర్టు ఉత్తర్వు ఇచ్చింది. కేసు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. బెల్లంపల్లి పట్టణం బాబు క్యాంపు కు చెందిన బండ సాయికృష్ణ 2020 తేదీ 21న మధ్యాహ్నం తన పిల్లలతో ఆడుకోవడానికి ఇంటికి వచ్చిన మైనర్ బాలికను ఇంట్లోకి తీసుకువెళ్ళి గదిలో అసభ్యకరంగా ప్రవర్తించాడు.సదరు బాలిక ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్ళి జరిగిన విషయం తల్లికి చెప్పింది. బాధితురాలి తల్లి బెల్లంపల్లి 1టౌన్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఇన్స్పెక్టర్ బి.రాజు కేసు నమోదు చేశారు. మంచిర్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి కోర్టు కేసు విచారణ చేసింది. లాల్ సింగ్, శ్రీనివాస్ నాయక్ ఇరువురి వాదనలు జడ్జి విన్నారు. ముద్దాయి పై నేరం రుజువు కావడంతో జడ్జి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ. 10,000 జరిమానా విధించారు. బాధితురాలికి రూ.2 లక్షలు కాంపెన్సేషన్ ఇప్పించాలని (డి ఎల్ ఎస్ ఏ) ను ఆదేశించారనీ బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు.




# కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి

- జడ్జి దుర్గం గణేశ్

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** ప్రతి కార్మికుడు తన హక్కులను రక్షించుకునేందుకు కార్మిక చట్టాలను సమర్ధంగా వినియోగించుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ సూచించారు. మేడే వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేశ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సహా అన్ని రంగాల కార్మికులు తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డులు పొందాలని తెలిపారు. ఈ కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే బీమా వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు.సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు కార్మిక చట్టాల ప్రాముఖ్యత, కార్మికులకు లభించే హక్కులు, సంక్షేమ పథకాలపై వివరంగా అవగాహన కల్పించారు. అనంతరం సీనియర్ కార్మికుడిని జడ్జి గణేశ్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు పబ్బతి లక్ష్మి కాంతారెడ్డి, టీకే సత్యనారాయణ, కోడం అజయ్, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్, వడ్లకొండ రవికిరణ్, వేముల స్నేహ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మక్కలు కొనుగోలు చేయడంలో విఫలమవుతున్న ప్రభుత్వం

- గాదె ప్రభాకర్ రెడ్డి విమర్శ



**ప్రజా వాయిస్ హన్మకొండ** /పరకాల పరకాల: రైతుల పండించిన మొక్కజొన్న కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి గాదే ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సోమవారం పరకాల పట్టణంలో ని వ్యవసాయ మార్కెట్లో వరి, మొక్కజొన్న, రైతులతో కలిసి వారి సమస్యలను కలుసుకున్నారు. పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారుఈ సందర్భంగా సీపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. హనుమకొండ జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకటనలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా మొక్కజొన్న, వరిని కొనడం లేదని, 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని, ఒక పక్కన అకాల వర్షాలు, తీవ్రమైన ఎండలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం మూలంగా ప్రైవేటు వ్యాపారస్తులకు 1700 క్వింటా చొప్పున అమ్మడం మూలంగా క్వింటాకి రైతులు 700 రూపాయలు నష్టాకి అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. రైతులకు కనీసం గన్ని సంచులను సమకూర్చే స్థితిలో కూడా ప్రభుత్వం లేదని మండిపడ్డారు.కొనుగోలు కేంద్రాలలో కనీసం త్రాగునీరు కూడా ఎక్కడ ఏర్పాటు చేయలేదని . కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతిరోజు పర్యటన,పర్యవేక్షణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఐకెపి, పిఏసీఎస్, వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం అందుకు అనుగుణమైన చర్యలు తీసుకోకపోవడం మూలంగా గత 20 రోజుల నుండి రైతులు ధాన్యం,మొక్కజొన్నలు ప్రభుత్వం కొంటదని ఎదురు చూస్తు, దిక్కులేని పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యాపారులను, దళారీల వద్దకు రైతులు వెళ్లి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల వ్యవసాయ మార్కెట్లో ఇప్పటికి 9 మొక్కజొన్న సంచులు ఉన్నాయని ఇవి గోదాములకు తరలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన . ప్రభుత్వం ఇప్పటికైనా పరకాల లోనే రైతు తెచ్చిన ప్రతి పంటను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. లేనియెడల ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 11వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సారంపల్లి వాసుదేవ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి రాగుల రమేష్ పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ బొచ్చు ఈశ్వర్ మడికొండ ప్రశాంత్ రవి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# దుర్గమ్మ జాతరలో మట్టి బరిలో మల్లయుద్ధం


- ఊరంతా ఉత్సాహం!
- కుస్తీ పోటీలతో జాతరకి ప్రత్యేక ఆకర్షణ
- యువకుల బలం, నైపుణ్యానికి ప్రేక్షకుల హర్షధ్వానాలు
- ఘనంగా ముగిసిన జాతర ఉత్సవాలు
- భక్తులతో కిక్కిరిసిన తల్లి దర్శనం



**ప్రజా వాయిస్, పెద్ద శంకరంపేట :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలోని చీలపల్లి గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి జాతర ఉత్సవాలు భక్తుల సందడితో ఘనంగా ముగిసాయి. సంప్రదాయ పూజలు, ఆచారాలతో ప్రారంభమైన ఈ జాతర గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది.జాతరలో భాగంగా నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మట్టి బరిలో గ్రామీణ యువకులు పోటీ పడుతూ తమ బలం, నైపుణ్యాన్ని చూపించారు. పోటీలను చూసేందుకు భారీగా ప్రజలు తరలివచ్చి హర్షధ్వానాలతో ఉత్సాహాన్ని నింపారు.జాతర ఉత్సవాలు 01-05-2026 నుంచి 04-05-2026 వరకు ఘనంగా నిర్వహించాం అనిగ్రామ సర్పంచ్ తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తూ సంప్రదాయ క్రీడలకు ప్రోత్సాహం అందించారు.భక్తులు దుర్గమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ జాతరలో పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో జాతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

# చెత్తలో మునిగిన పెద్ద శంకరంపేట

- పడకేసిన పాలన
- పట్టణ ప్రవేశానికే చెత్త కుప్పల "స్వాగతం"
- రోడ్ల పక్కనే పేరుకుపోయిన వ్యర్థాలు... దుర్వాసనతో నరకం
- పట్టణ స్థాయిలో ఉండాల్సిన శుభ్రత ఎక్కడ?
- రహదారుల వెంట చెత్త కుప్పలు
- దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు
- మేజర్ పంచాయతీకి ఈ పరిస్థితి ఎందుకు?
- అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..






**ప్రజా వాయిస్ పెద్ద శంకరంపేట:** మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న పెద్ద శంకరంపేటలో చెత్త సమస్య తీవ్రరూపం దాల్చింది. పట్టణానికి వచ్చే ప్రధాన రహదారుల వెంట చెత్త కుప్పలు పేరుకుపోయి, గ్రామ ప్రవేశ ద్వారం వద్దే అసహ్యకర దృశ్యాలు కనిపిస్తున్నాయి.పట్టణానికి తగిన శుభ్రత, చెత్త నిర్వహణ పూర్తిగా నిర్వీర్యమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త కుప్పలు కనిపిస్తూ రోడ్లే డంపింగ్ యార్డులా మారిపోయాయి. దుర్వాసనతో ప్రజలు రోజూ ఇబ్బందులు పడుతున్నారు.వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మేజర్ గ్రామ పంచాయతీ అయినప్పటికీ ఇలాంటి పరిస్థితి నెలకొనడం పాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ఆర్ఎస్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో బారేగూడలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజా వాయిస్ చింతలమానేపల్లి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలోని బారేగూడ మెయిన్ రోడ్డులో శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభమైంది. జ్యోతిరావు పూలే — సావిత్రీబాయి పూలే విగ్రహాల సమీపంలో ఏర్పాటైన ఈ చలివేంద్రాన్ని యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తూమోజు వెంకటేష్ గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు.పెరుగుతున్న వేసవి తాపం నేపథ్యంలో వాహనదారులకు, బాటసారులకు స్వచ్ఛమైన చల్లటి నీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్లే శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజూ నిరంతరం మంచినీరు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే సందీప్, యూత్ సలహాదారు ఎద్దు ప్రకాశ్, కార్యదర్శి మోర్లే రవి, గ్రామ పెద్దలు మోర్లే రామయ్య, గ్రామస్థులు శ్రీనివాస్, మధుకర్, యూత్ సభ్యులు మోహన్, సాయి తిరుపతి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల స్థలాల కోసం పాత్రికేయులు సొసైటీ ఏర్పాటు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ మహేందర్ జి
- అర్హులైన విలేకరులకు అక్రిడేషన్లు,ఇండ్లు నిర్మించి ఇవ్వాలి
- జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ

**ప్రజా వాయిస్; ములుగు జిల్లా.**/జిల్లాలోని పాత్రికేయులు ఇండ్ల స్థలాలను పొందడానికి జిల్లాలో హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ జి మాట్లాడుతూ జిల్లాలో హౌసింగ్ సొసైటీ లేని కారణంగానే ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగలేదని, స్థల పరిశీలన చేసి అర్హులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జె.జాక్ కన్వీనర్ గుర్రపు శ్రీధర్ మాట్లాడుతూ అర్హులైన విలేకరులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలో 2024 సంవత్సరంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి సీతక్క శంకుస్థాపన చేయగా నేటి వరకు భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని, ఇప్పటికైనా భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు జినుకల ప్రభాకర్, కో- కన్వీనర్లు పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సంగ రంజిత్, చల్లగురుగుల రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల సాగుతోనే రైతులకు మేలు

- మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు వేయాలి
- క్వింటాకు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం
- ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి
- ఏకిన్ పూర్ లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో ఏఓ నాగమణి, ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి



**ప్రజా వాయిస్, కోరుట్ల:** ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం ఏకిన్ పూర్ 6 వ వార్డులో నిర్వహించిన వ్యవసాయ అవగాహన సదస్సు విజయవంతమైంది. రైతు వారము కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులతో ముఖాముఖి మాట్లాడి, రాబోయే సీజన్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఏఓ నాగమణి సమావేశంలో వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ.. రైతులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. ముఖ్యంగా 'సన్న వడ్ల' సాగుపై ఆమె ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు అదనంగా బోనస్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, సన్న రకాలు పండిస్తే రైతులకు ఆర్థికంగా గొప్ప వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రైతులు ధృవీకరించబడిన సన్న రకాలను మాత్రమే ఎంచుకోవాలని, నీటి వినియోగం మరియు తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. పంటకోత తర్వాత వెంటనే లోతు దుక్కి చేయడం వల్ల మొగి పురుగు నిద్రావస్థ దశ అయిన 'ప్యూప'ను నాశనం చేయవచ్చని శాస్త్రీయంగా వివరించారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడి భూములను చౌడుబార్చుకోవద్దని, మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువులు వేయాలని, పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుమును భూమిలోనే దున్నాలని కోరారు. ఉద్యానవన శాఖాధికారి అన్వేష్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పెంపకంపై దృష్టి సారించాలని కోరారు. "ఆయిల్ పామ్ సాగు చేస్తే 30 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చు. మార్కెట్ ధరలతో సంబంధం లేకుండా దీనికి డిమాండ్ ఉంటుంది. డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) ఏర్పాటు చేసుకునే రైతులకు ప్రభుత్వం భారీగా సబ్సిడీలు అందిస్తోంది. దీనివల్ల నీరు ఆదా అవ్వడమే కాకుండా, ఎరువులను కూడా నేరుగా మొక్కల వేర్లకు అందించవచ్చు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, అల్లం, పసుపు సాగు చేసి అదనపు లాభాలు పొందవచ్చు. పండ్ల తోటల పెంపకానికి ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం నుంచి మొక్కలు, రాయితీలు కల్పిస్తాం" అని వివరించారు. ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, సన్న వడ్లు పండించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆధునిక పద్ధతులు పాటిస్తే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఏకిన్ పూర్ వార్డు లోని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వార్డు పరిధిలోని రైతులు అధికారుల సూచనలను పాటించి ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నరేష్, అలాగే ఏఎంసీ అధికారులు వార్డు ప్రతినిధులు మరియు ఏకిన్ పూర్ గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సోదరులపై వస్తున్న ఆరోపణల రీత్యా వివరాలు సేకరించిన ప్రజా వాయిస్

- తప్పుడు సమాచారంతో వార్త సేకరణ చేస్తున్నవారిపై సంస్థ ఉపేక్షించేది లేదు
- అర్హులైన జర్నలిస్టులకు అధికారుల పర్యవేక్షణలోనే ఇళ్ల నిర్మాణాలు
- ప్రజలను తప్పుత్రోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవు
- ప్రజావాయిస్ పత్రికకు మచ్చ తెచ్చే వారిపై చర్యలు తీసుకుంటామని ఎడిటర్ మేనం శ్యామ్ హెచ్చరిక.



**ప్రజా వాయిస్ వరంగల్** (రాయపర్తి):వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో జర్నలిస్ట్ కుటుంబాల. ఇళ్ల నిర్మాణాలపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా మరియు కొన్ని వర్గాల్లో వస్తున్న ఆరోపణలను అధికారులు మరియు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని, కేటాయింపుల ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు.రాయపర్తి జర్నలిస్ట్ లపై నిన్న వచ్చిన వార్త ప్రచురణ పై రాయపర్తి విలేఖరులతో ఆయన మాట్లాడారు.ప్రజా వాయిస్ లో వచ్చే ప్రతి వార్త కేవలం ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకే ఉంటాయని ఆయన అర్హులైన జర్నలిస్ట్ లతో మాట్లాడి ,రాయపర్తి జర్నలిస్ట్ లపై వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు..నిన్న ప్రజా వాయిస్ లో వచ్చిన కథనం పై ఎలాంటి అవగాహన లేకుండా వేరే జిల్లాకి చెందిన వ్యక్తి రాయడంతో ప్రజా వాయిస్ పేపర్ కు మచ్చ తెచ్చేవిధంగా వ్యవహరించిన వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని ఆ సంస్థ ఎడిటర్ మేనం శ్యామ్ తెలిపారు. అనంతరం బాధిత జర్నలిస్ట్ సోదరులు మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబాలకు ఇళ్ల మంజూరు అనేది ఏకపక్షంగా జరిగిన నిర్ణయం కాదని, ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఉన్నతాధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిందని వారు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రతి అడుగును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అర్హులకు ఇళ్లను కేటాయించడం జరిగిందని వివరించారు.

**నిజమైన జర్నలిస్టులకు దక్కిన గౌరవం..**

క్షేత్రస్థాయిలో ఉంటూ, సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అనాధికారిక (Unaccredited) జర్నలిస్టులను కూడా ఈ పథకంలో గుర్తించడం విశేషం. కేవలం గుర్తింపు కార్డులు ఉన్నవారికే కాకుండా, జర్నలిజమే వృత్తిగా నమ్ముకుని పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి, వారికి ఇళ్లను మంజూరు చేయడం ద్వారా ప్రభుత్వం వారికి సరైన గౌరవం కల్పించిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జర్నలిస్ట్ కుటుంబాలకు ఇళ్ల కేటాయింపుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దనీ.అర్హుల జాబితా తయారీలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉందనీ జర్నలిస్ట్ కుటుంబాలకు జర్నలిజంపైనే ఆధారపడి బతుకుతున్న వారికి సరైన గౌరవం దక్కింది.రాజకీయ ప్రయోజనాల కోసం లేదా వ్యక్తిగత కక్షలతో వాస్తవాలను వక్రీకరించి మాట్లాడటం సరికాదని, దశాబ్దాల కాలంగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల కల నెరవేరుతున్న తరుణంలో ఇలాంటి ఆరోపణలు చేయడం దురదృష్టకరమని సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు.



# ఎలిగేడు రామాలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

- హనుమాన్ దీక్షపరులకు బీక్ష వడ్డించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు.

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** ఎలిగేడు మండల కేంద్రంలోని రామాలయంలో హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ దీక్ష స్వాములకు ఎమ్మెల్యే విజయరమణ రావు బీక్షను వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

- ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లా** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో సోమవారం ఇందిరమ్మ నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు కు బ్యాండ్ భజంత్రీలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ ,వార్డు మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు కొప్పునూరు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంగళహారతులు పట్టి మంత్రిని ఆహ్వానించినారు.మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు నూతన గృహప్రవేశాలు 1బడికెల జయమ్మ, 2 సాజిదా మక్బులు, 3 ఆసియా రఫీ ల మూడు ఇందిరమ్మ ఇండ్ల దగ్గర కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ అనవసరంగా ఎక్కువ ఖర్చు చేసి ఇల్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని ఉన్నదాంట్లోనే సర్దుకుని కట్టుకోవాలని సూచించారు.లబ్ధిదారులు మాట్లాడుతూ మేము జీవితంలో ఇండ్లు కట్టుకుంటామా అనే ఊహించలేకపోయామని కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు ఇండ్లు ఇచ్చి ఆదుకొని స్వయంగా మంత్రి వారులే గృహ ప్రారంభోత్సవానికి మా ఇంటికి వచ్చి మాకు అండగా ఉన్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.పేదల బతుకులు మారాలంటే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని నిరూపించాం అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటూ పోవడమే మా లక్ష్యం అంటూ గ్రామంలోని ఇండ్లు లేని వారి అందరికి విడతల వారిగా ఇండ్లు వస్తాయని ఎవరు అధైర్య పడొద్దని అన్నారు గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పెబ్బేటీ రామచంద్రారెడ్డి కృష్ణప్రసాద్ యాదవ్ అగ్గన్నగారి శ్రీలత రెడ్డి చంద్రశేఖర్ యాదవ్ పెబ్బేటీ తేజా రెడ్డి బాగ్గారి నరసింహ రెడ్డి జ్యోతిగౌడ్ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్‌లో బీజేపీ విజయోత్సవాల నిర్వహణ

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** పశ్చిమ బెంగాల్, అస్సాం,పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేందర్ ప్రసాద్, సీనియర్ నాయకులు కందునూరి కుమార్, మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్, బెజ్జంకి దిలీప్, కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, ఎర్రం సంతోష్ రెడ్డి, మాటూరి వెంకటస్వామి, మెందే శంకరయ్య, ఎలవేనా తిరుపతి, గుడ్ల వెంకటేష్, ఆగండ్ల గట్టయ్య, గజాబేంకర్ పవన్, బుసరపు సంపత్, శేఖర్ మాస్టర్, వలస సాయి కుమార్, ఎగుర్ల రాజయ్య, మహేష్ పటేల్, సోడా శ్రీనివాస్, శాలిగంటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.





# సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయండి

- వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్

**ప్రజా వాయిస్.. వనపర్తి** జిల్లావనపర్తి జిల్లావీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల వ్యవసాయ అధికారి డాకేసర్ గౌడ్ ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయడం శ్రేయస్కరమని,వ్యవసాయ పెట్టుబడులు తగ్గుతాయని లాభాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఆధునిక పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు.రసాయనిక ఎరువుల వాడకండి తగ్గించి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే భూమి సారవంతంగా ఉంటుందని పంటల దిగుబడి అధికంగా ఉంటుందని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో వ్యవసాయం చేయాలని సలహా ఇచ్చారు.సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే పోషక విలువలు పెరిగి పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను అందిస్తూ భూమి పోషక విలువలు తెలుసుకొని తదనుగుణంగా ఎరువులను ఎంత మోతాదులో ఉపయోగించాలని తెలుసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి అభిలాష్, గ్రామ సర్పంచ్ స్వరాజ్య లక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలపై నిర్లక్ష్యం

- అధికారుల పర్యవేక్షణ లోపం
- నాణ్యత లోపంతో రైతు వేదిక నిర్మాణం

**ప్రజా వాయిస్ హన్మకొండ** /దామెర రైతు వేదికలపై నిర్లక్ష్యమేలా రైతుల సంక్షేమం కోసం సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన రైతు వేదికలు ఆదిలోనే హంసపాదిలా తయారయ్యాయి. పరకాల నియోజకవర్గం దామెర మండల కేంద్రంలోని రైతు వేదిక తేదీ 26-7-2021 సంవత్సరంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించాడు. బండలు పగిలిపోయి. పగుళ్లు ఏర్పడ్డాయి రైతు వేదిక నిర్మించేటప్పుడు సంబంధిత అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించవలసిన బాధ్యత వారిపై ఉంది. కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు ఆశపడి నిర్మాణం జరిగేటప్పుడు కన్నెత్తి చూడకపోవడంతో కాంట్రాక్టర్ నాణ్యత లోపంతో రైతు వేదిక నిర్మాణం చేశాడు. బండలు పగిలిపోయి . గోడలు బీట్లు పడి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 22 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు వేదిక శిథిల వ్యవస్థకు చేరింది. గత ప్రభుత్వ కాలంలో కాంట్రాక్టర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధిత అధికారులపై కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రైతు వేదికకు మరమ్మతులు చేయించాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు.



# అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠాను చేదించిన సంగారెడ్డి జిల్లా పోలీసులు

- రూ:2 లక్షలు, 1- పిస్టల్ (2 రౌండ్స్), 1-ఎయిర్ గన్, 2-కత్తులు, 6-సెల్ ఫోన్లు, టిప్పర్ స్వాధీనం
- నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**ప్రజా వాయిస్ సంగారెడ్డి :** అంతరాష్ట్ర దొంగల ముఠాను సంగారెడ్డి పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ వారి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, నారాయణఖేడ్ పట్టణంలోని మనూర్ ఎక్స్ రోడ్ వద్ద తేది 09/10-04-2026 మధ్య రాత్రి డీసీఎం వాహనం దొంగతనం జరిగినట్లు తెలిపారు. ఈ విషయమై నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు మాలిపాటిల్ దత్తు తేది 11-04-2026న ఉదయం 10:15 గంటలకు ఫిర్యాదు చేయడం జరిగింది. తన డీసీఎం వాహనం (నంబర్: ఎపి 28 టిఇ 3708)ను 09-04-2026న మధ్యాహ్నం 12 గంటలకు డ్రైవర్ గైనీ సునీల్ మనూర్ ఎక్స్ రోడ్ వద్ద పార్క్ చేసి గ్రామానికి వెళ్లగా, మరుసటి రోజు రాత్రి 9 గంటలకు వాహనం కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. ఈ మేరకు నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 84/2026, సెక్షన్ 305(బి) బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. వివరాలలోని వెళితే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, నారాయణఖేడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు సేకరించి, తేది 03-05-2026 రాత్రి 9:30 గంటలకు నారాయణఖేడ్ పట్టణంలోని పంచగామ కమాన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు: మహమ్మద్ ఖుర్షీద్ అహ్మద్ (వయసు 53, డ్రైవర్, కుత్‌కట్‌పల్లి, హైదరాబాద్) మహమ్మద్ జాఫర్ అలీ (వయసు 55, డ్రైవర్, చాంద్రాయణగుట్ట, హైదరాబాద్) వారి వద్ద నుండి 1 పిస్టల్ (2 రౌండ్స్), ఒక ఎయిర్ గన్, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఇద్దరు వ్యక్తులు నదీమ్ ఖాన్, షేక్ ఐజాజ్, సయ్యద్ సయీద్, షేక్ నిజాం, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్, గులాం రబ్బానీ, సలావుద్దీన్, బాబా, మొహ్సిన్ షా, రేహాన్ తదితరులతో కలిసి గ్యాంగ్‌గా ఏర్పడి సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో వాహన దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. ఒక రాష్ట్రంలో వాహనాలను దొంగిలించి, మరో రాష్ట్రంలో విక్రయించడం ద్వారా పోలీసులను తప్పుదోవ పట్టించే విధంగా నేరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. అరెస్ట్ చేయబడిన నిందితుల వివరాలు: మహమ్మద్ ఖుర్షీద్ అహ్మద్, మహమ్మద్ జాఫర్ అలీ, సయ్యద్ సయీద్, షేక్ నిజాం, మహమ్మద్ సలీం, మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్ పరారీలో ఉన్న నిందితులు: నదీమ్ ఖాన్, షేక్ ఐజాజ్, గులాం రబ్బానీ, సలావుద్దీన్, బాబా, మొహ్సిన్ షా, రేహాన్. నిందితుల నుండి స్వాధీనం చేసిన సొత్తు 1-పిస్టల్ (2 రౌండ్స్), ఎయిర్ గన్, కత్తులు – 2 నగదు రూ. 2,00,000, సెల్‌ఫోన్లు ఆరు, టిప్పర్ వాహనం (ఎం.హెచ్ 22 ఎఎ 1413) ఒప్పుకున్న కేసులు: మొత్తం 11 కేసులు (తెలంగాణ – 5, కర్ణాటక – 1, మహారాష్ట్ర – 5)లో వాహన దొంగతనాలు చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు.గతంలో కూడా ఎ1- ఖుర్షీద్ అహ్మద్‌పై కర్ణాటక, హైదరాబాద్ పరిధిలో పలు వాహన దొంగతన కేసులు ఉన్నాయి. A2 జాఫర్ అలీపై ఎన్.డి.పి.ఎస్ కేసులో జైలుకు వెళ్లిన చరిత్ర ఉంది. అంతర్రాష్ట్ర వాహన దొంగల ముఠాను అరెస్టు చేసి, ఈ కేసును ఛేదించిన సిసిఎస్ సంగారెడ్డి బృందం, నారాయణఖేడ్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ ప్రెస్ మీట్ నందు అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ప్రసాద్ రావ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మక్కల కొనుగోలు కేంద్రాలు రైతు దోపిడి కేంద్రాలుగా మారాయి

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు. దీంతో రైతులు 20 నుంచి 30 రోజులపాటు మార్కెట్ యార్డుల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.నిబంధనల పేరుతో పరిమితంగా కొనుగోళ్లు జరపడం వల్ల దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసి, మళ్లీ అధికారులతో కుమ్మక్కై అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. రవాణా, హమాలీ తదితర ఖర్చుల పేరిట రైతులపై అదనపు భారం మోపుతున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని పేర్కొన్నారు. రైతు డిక్లరేషన్ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే రైతులంతా ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.అలాగే, ఎల్లుండి నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు పెద్ద ఎత్తున హాజరై నిరసనకు మద్దతు తెలపాలని వారు రైతులకు విజ్ఞప్తి చేశారు.

## రైతు సంగ్రామ సదస్సు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన చల్లా



**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** ఈ నెల 6వ తేదీన వరంగల్ లో నిర్వహిస్తున్న రైతు సంగ్రామ సదస్సు సంబంధించిన వాల్ పోస్టర్ ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హన్మకొండలోని వారి నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..రైతు డిక్లరేషన్ పేరుతో మోసంచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి రైతులంతా ఏకంకావాలని.ఈ నెల 6వ తేదీన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్న రైతు సంగ్రామ సదస్సు భారీ సంఖ్యలో రైతులు హాజరుకావాలని కోరారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఘనవిజయం

- కథలాపూర్ లో మిన్నంటిన సంబరాలు

**ప్రజా వాయిస్, కథలాపూర్** మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించి, విజయదుందుభి మోగించిన నేపథ్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాణాసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మూడు రాష్ట్రాల ప్రజలు బీజేపీకి పట్టం కట్టడం శుభపరిణామమని, ప్రధాని మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకున్న నమ్మకానికి ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణతో పాటు దేశమంతా కాషాయమయం అవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ఓటర్లకు ఈ సందర్భంగా వారు పాదాభివందనాలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడురాచమడుగు వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, గాందరి శ్రీనివాస్, పిడుగు ప్రతాప్ రెడ్డి, ఆరే శివ, రాజాం, ప్రసాద్, భూమయ్య, కిషోర్, రాము నాయక్, రాజేందర్, సత్యం, గంగారెడ్డి, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.






## దోమకొండలో రైతు వారోత్సవం

**ప్రజావాయిస్ దోమకొండ** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం దోమకొండ రైతు వేదికలో రైతు వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మణిదీపిక మాట్లాడుతూ రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేల ఆరోగ్య పరిరక్షణ, భూసార పరీక్షల ప్రాముఖ్యత, సమతుల ఎరువుల వినియో గం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం వంటి అంశాలపై శాస్త్రీయ పద్ధతుల్లో రైతులకు వివరించారు.రైతులకు సాయిల్ హెల్త్ కార్డు ద్వారా భూ సార పరీక్షల ప్రయోజనాలు, పంటల దిగుబడులు మెరుగుపరచుకునే మార్గాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కృష్ణారెడ్డితో పాటు మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు


## నూతన సారధులు కాంగ్రెస్ పార్టీని బలోపేతము చేయాలి

- కాంగ్రెస్ కొత్త సారధులతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్

**ప్రజా వాయిస్ దోమకొండ**/కాంగ్రెస్ పార్టీ కొత్త మండల సారధులు పార్టీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ దిశా నిర్దేశం చేశారు.సోమవారం హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతన మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో పర్యటిస్తూ మండల కమిటీలను పునర్వ్యవస్థీకరించి పార్టీ కార్యకలాపాలను విస్తరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, నూతన మండల అధ్యక్షులు పాత రాజు, ఆశబోయిన శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, నోషిలాల్, మాజీ మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి, సుతారి రమేష్, కౌన్సిలర్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ తీర్మల్ గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి, సర్పంచులు ఐరేణి నర్సయ్య, సదర్ నాయక్, అనిల్, సంతోష్ రెడ్డి, సంతోష్ భూక్యా, స్వామి, రావుల వినోద ప్రభాకర్, మల్లేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.సీనియర్ నాయకులు భూమాగౌడ్, సుదర్శన్, అబ్రబోయిన స్వామి, లింబాద్రి, భాశెట్టి నాగన్న, శంకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పట్టపగలు వెలుగుతున్న దీపాలు



**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పట్టణంలో ఆయా వార్డులో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పట్టపగలు దీపాలు వెలగడంతో ప్రజలు అవాక్కయ్యారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దీపాలు వెలుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. 24 గంటలు దీపాలు వెలగడం ద్వారా ప్రభుత్వానికి కరెంటు బిల్లుల రూపంలో నష్టం జరుగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పగలు కాకుండా రాత్రి సమయాల్లో విద్యుత్ వెలుగులు నింపాలని ప్రజలు కోరుతున్నారు.

## భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జె. నరేష్ బాధ్యతల స్వీకరణ

**ప్రజావాయిస్ దోమకొండ**/కామారెడ్డి జిల్లాలో భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా జె. నరేష్ కుమార్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి కి పూల మొక్కను అందజేశారు.



## రైతును మోసం చేసిన రియల్టర్

- 96 లక్షలు కట్టి మోసపోయిన రైతు బాల్ రెడ్డి

**ప్రజా వాయిస్ బోయిన్పల్లి**/ సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం నీలోజి పల్లె గ్రామానికి చెందిన కొనుకటి బాల్రెడ్డి అనే రైతు నాంపల్లి గ్రామానికి చెందిన నీలం శ్రీనివాస్ దగ్గర సర్వే నంబర్ 107 లో 3 గుంటలు తిప్పాపూర్ ఏరియా మరో సర్వే నంబర్ 520 బి/1/ 1/ 2లో 4 గుంటలు మరో సర్వేనెంబర్ 521 సి/1, 2 గుంటలు మొత్తం ఆరు గుంటలు రిజిస్ట్రేషన్ బాల్రెడ్డి పై చేసిన ల్యాండ్ ఎక్కడుందో చూపించండి రియాల్టర్ శ్రీనివాస్ రైతు వెళ్లి శ్రీనివాసును అడగగా ల్యాండ్ గురించి నా వద్దకు వస్తే నీవు బతకవు అంటూ బెదిరించడం జరిగింది దిక్కుతోచని స్థితిలో రైతు దిన స్థితిలో పడిపోయాడు అధికారులు సైతం చూసి చూడనట్టు ఉంటున్నారు అధికారులే పట్టించుకోనప్పుడు మరి దీనిపై ఎవరు చర్యలు తీసుకుంటారు వెంటనే పై అధికారులు దీనిపై స్పందించి రైతుకు భూమి చూపించి న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాం బాల్రెడ్డి చూపించని యెడల చావే శరణ్యం అంటున్నా రైతు దీనిపై స్పందించాల్సిన అవసరం ప్రభుత్వ అధికారులకు ఎంతైనా ఉంది ఈ రైతుకు భూమి ఇప్పించే వరకు రియాల్టర్ శ్రీనివాసుపై తగు చర్యలు తీసుకోవాలని కోరిన రైతు



## ఆయిల్ ఫామ్ కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి

**ప్రజా వాయిస్, పాపన్నపేట** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా పాపన్నపేట మండలంలో రైతు వారోత్సవం ఘనంగా నిర్వహించారు. రైతులకు మట్టి నమూనాలు సేకరించే విధానం వివరించి వాటి పరీక్ష కోసం ఏఈఓ లను అందించాలని సూచించారు. వరి మాత్రమే సాగు చేయడం వల్ల ఆర్థిక నష్టం, భూసార అస్త్రం జరుగుతుందని రైతులకు తెలిపి ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఆధునిక రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం పాటించాలని కోరారు... ఫోటో రైట్ అప్. ప్రజా వాయిస్...





## సిబ్బందికి సేఫ్టీ కిట్ అందజేత

,ఏ ఈ వెంకటప్ప రెడ్డి

**(ప్రజా వాయిస్) చేగుంట**చేగుంట మండల కేంద్రంలోని గల సబ్ స్టేషన్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజులలో భాగంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు ఏఈ వెంకటప్ప రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా మా విద్యుత్ సిబ్బందికి సేఫ్టీ కిట్లు పంపిణీ చేయడం జరిగింది, సేఫ్టీ కిట్లు అనగా హెల్మెట్ గ్లౌజులు ఎర్త్ రాడు వంటివి మా సిబ్బందికి ఇవ్వడం జరిగింది. వాటిని ఉపయోగిస్తూ ప్రజలకు సేవలు అందించాలని వారు సిబ్బందికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటప్ప రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రాములు, లైన్మెన్ కిష్టయ్య, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు,

## రోడ్లపై వడ్లు ఆరబోస్తే చర్యలు తప్పవు

- పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక....

**ప్రజా వాయిస్, పాపన్నపేట** మెదక్– బొడ్మాట్ పల్లి రహదారిపై వరి ధాన్యం ఆరబోస్తున్న రైతులకు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక జారీ చేశారు. సోమవారం నాడు ఎల్లాపూర్, మినుపూర్, కొత్త పల్లి, గ్రామ శివారులలో పరిశీలించిన ఆయన, రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వరి ధాన్యం ఉప్పల వద్ద రాళ్లు కర్రలు పెట్టడం రాత్రివేళ వాహనదారులకు కనిపించక ప్రమాదాలకు దారితీస్తుందన్నారు, తక్షణమే రోడ్లపై వరి ధాన్యాన్ని తీసివేయాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.





# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- అన్ని రంగాల్లో ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే నాయిని

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని మౌలిక వసతుల పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రజా ప్రభుత్వంలో గడిచిన రెండేళ్లలో గణనీయమైన మార్పులు సాధించామని చెప్పారు.సోమవారం బల్దియా మేయర్ గుండు సుధారాణితో కలిసి 52వ డివిజన్ నైమ్‌నగర్‌లో రూ.110 లక్షలతో, 9వ డివిజన్ రాయ పూర్‌లో రూ.50 లక్షలతో చేపట్టనున్న అంతర్గత రహదారులు మరియు సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని, మాట్లాడుతూ. ఆమోదించిన ప్రతి పనిని జాప్యం లేకుండా పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో వర్షాకాలం వచ్చేలోపు పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. అన్ని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సానుకూల పరిణామమని అన్నారు. మే 6న కార్పొరేటర్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, వారి సహకారం మరియు సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ఎక్కడా రాజకీయాలు, కులాలు, మతాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాన దృష్టితో ముందుకు వెళ్లామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మేము ప్రజా పక్షం.. మీరు దోపిడీ పక్షం

- ప్రజల బాధలు విన్న..సమస్యలపై హామీల వర్షం!
- ప్రతిపక్షాల సూచనలకూ తలుపులు తెరిచే ఉంచాం
- అంబేద్కర్ ఆశయ సాధనకే నా జీవితం అంకితం
- ట్రాఫిక్ తగ్గింపుకు రైతు మార్కెట్ ఏర్పాటు
- నందిపాడు ప్రమాదాలకు ముగింపు
- ఫ్లైఓవర్ ను ప్రభుత్వమే పూర్తి చేస్తుంది
- ఏరియా ఆసుపత్రికి నిధులు
- త్వరలో సేవలు ప్రారంభం
- డంపింగ్ యార్డ్ పై శాశ్వత పరిష్కారం
- ప్రజలకు ఊరట
- సాగు–తాగునీటి ప్రాజెక్టులతో రైతులకు భరోసా
- కార్మిక సంక్షేమానికి ప్రత్యేక దృష్టి,కొత్త భవనాల హామీ
- నేనేం తప్పుచేయలేదు.. ప్రతిపక్ష నేతలపై ఘాటు వ్యాఖ్యలు
- విలేకరులతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖాముఖి.



**ప్రజా వాయిస్,మిర్యాలగూడ.** మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్డు ప్రమాదాల భయం, ఆసుపత్రి నిర్మాణ ఆలస్యం, డంపింగ్ యార్డ్ దుర్వాసన, సాగు–తాగునీటి కొరత వంటి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, సామాన్యులు ఇచ్చే సూచనలకు అనుగుణంగా పనిచేస్తామని, ఎలాంటి బేషజాలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొంటూ, తన అభిమానులు గానీ BLR బ్రదర్స్ గానీ తప్పు చేయరని, ఎవరైనా తప్పు చేస్తే బాధ్యత తనదేనని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, దోపిడీపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన వైటీపీఎస్‌లో అవినీతికి అంతం లేదని, యాదాద్రి పవర్ ప్లాంట్ గత పాలకులకు ఏటీఎంలా మారిందని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలో ప్రజాధనం వృధా అయిందని విమర్శిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను తాను నెరవేర్చుతున్నానని తెలిపారు. పట్టణంలో డివైడర్ల అంశంపై వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే, నిబంధనల ప్రకారమే ఏర్పాటు జరిగిందని, రెండు చోట్ల మాత్రమే మార్పులకు అవకాశం ఉందని చెప్పారు. ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్లో రైతు మార్కెట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నందిపాడు చౌరస్తా వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొంటూ, కాంట్రాక్టర్ విదేశాల్లో ఉండటంతో కమ్యూనికేషన్ లోపం వల్ల ఫ్లైఓవర్ పనులు ఆలస్యం అయ్యాయని, అందుకే ప్రభుత్వమే బాధ్యత తీసుకుని నిర్మాణాన్ని పూర్తిచేస్తుందని వెల్లడించారు. బెల్ట్ షాపుల నియంత్రణకు కృషి చేస్తున్నామని, వైన్స్ షాపుల తరలింపు అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తున్నామని చెప్పారు. త్వరలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభమవుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఏరియా ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, గత ప్రభుత్వం జీఓ ఇచ్చి అమలు చేయలేదని విమర్శిస్తూ, ఆసుపత్రి పనుల కోసం ఇటీవల రూ.2.66 లక్షలు విడుదల చేయించామని, త్వరలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అలాగే 14 వేల ఎకరాలకు సాగు–తాగునీరు అందించే దున్నపోతుల గండి పనులు పూర్తవుతాయని, కొండ్రపోలు–తోపుచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. మిర్యాలగూడ ఇండస్ట్రియల్ హబ్ కావడంతో కార్మికుల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తానని చెప్పిన ఎమ్మెల్యే, ఈఎస్ఐ హాస్పిటల్, రూరల్ పోలీస్ స్టేషన్, 33 కేవీ సబ్ స్టేషన్‌లకు కొత్త భవనాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. హాస్పిటల్ ఏరియాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి బిల్డింగ్ ఓనర్లకు నోటీసులు జారీ చేశామని, సమాధానం రాగానే తప్పనిసరిగా పార్కింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డంపింగ్ యార్డ్ అంశంపై స్పందిస్తూ గత ప్రభుత్వం 32 ఎకరాల్లో చేస్తామని చెప్పి వదిలేసిందని విమర్శించిన ఆయన, ప్రజా ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో రీసైనింగ్ చేసి పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, ప్రస్తుతం ఉన్న డంపును పూర్తిగా క్లియర్ చేసి భవిష్యత్తులో "డంపింగ్ అయిన రోజే క్లియర్ అయ్యే విధంగా" వ్యవస్థ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతుబంధు వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వెల్లడించారు.



# మండుతున్న ఎండలు.. ప్రయాణికుల పాట్లు

- ప్రాంగణాల్లేక పరేషాన్..
- బస్ షెల్టర్ లేని పస్తాపూర్ చౌరస్తా..

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ లో ప్రయాణికులు సేద తీరేందుకు బస్ షెల్టర్లు లేక పోవడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల అనువుగా లేని చేట నిర్మించగా, అక్కడికి ప్రయాణికులు వెళ్లడం లేదు.ప్రధానంగా జాతీయ రహదారి రాష్ట్ర రహదారుల కూడళ్లలో ఇక్కట్లు అధికమయ్యాయి.

**అనువైన చోట నిర్మించాలి..**

చౌరస్తాలు ప్రధాన కూడళ్లలో బస్సుల కోసం నిరీక్షించే ప్రయాణికులు నిలువ నీడలేక మండుటెండల్లో నిల్చుక తప్పడం లేదు. జహీరాబాద్ పట్టణంలో ప్రధానమైన దత్తగిరి, పస్తాపూర్,రంజోల్, మొగుడంపల్లి, బీదర్, చౌరస్తా కూడళ్లలో పాటు అదేవిధంగా దిగ్వాల్ కూడలిలోను ఇదే పరిస్థితి నెలకొంది. కావున ప్రయాణికుల సమస్యలపై అధికారులు , ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి అనువుగా ఉన్న చోట బస్ షెల్టర్లను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు..

# పంట మార్పిడి తో అధిక దిగుబడి

- రైతు బాగుంటే సమాజం బాగుంటుంది
- ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి
- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు.

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్** :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం,కనుకుల గ్రామంలో సోమవారం జరిగిన రైతు వేదిక స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ఎప్పటికీ ఒక్కటే పంట వేయడం కాకుండా లాభదాయకమైన పంటల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆయిల్ ఫామ్, పప్పు దినుసులు, వాణిజ్య పంటల పట్ల దృష్టి సారించాలన్నారు. రైతు సమస్యల పరిష్కారం పట్ల, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే ప్రజలంతా సంతోషంగా ఉంటారని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.మీ విజ్జన్న భరోసా పథకం : రైతు భరోసా, రైతు భీమా మాదిరిగా ఎంతో శ్రమకోర్చి పెద్దపల్లి నియోజకవర్గంలో కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు చేస్తూ రైతులకు మీ విజ్జన్న భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే అన్నారు. అటువైపు రైస్ మిల్లర్లను, ఇటు అధికార యంత్రంగాన్ని ఒప్పించి సమన్వయం చేస్తూ అహోరాత్రులు కష్టపడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్న ఏకైక నియోజకవర్గం పెద్దపల్లి నియోజకవర్గమని విజయ రమణారావు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం విషయంలో వారికి ఆపద సమయంలో ముందుండేది తానేనని అన్నారు. కొనుగోలు సెంటర్లలో ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులు ఈ విషయంలోనూ ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని చెప్పారు.రైతులను దోచుకున్న బీఆర్ఎస్ గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పెద్దల అండదండలతో రైతులను కటింగ్ గల పేరిట దోచుకు తిన్నారని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రభుత్వ అధికారులు,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంలో 'ప్రజావాణి'

- అందుబాటులోకి డివిజన్ స్థాయి ఫిర్యాదుల వేదిక
- సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి
- ఆర్డీవో జీవాకర్ రెడ్డి




**ప్రజా వాయిస్, కోరుట్ల:** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కేవలంజిల్లా కలెక్టరేట్లలో మాత్రమే నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై రెవెన్యూ డివిజన్ స్థాయిలోనూ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కోరుట్ల పట్టణంలోని రెవెన్యూడివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయంలో సోమవారం నూతనంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. డివిజన్ స్థాయిలో ప్రారంభమైన ఈ తొలి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. డివిజన్ పరిధిలోని పలు మండలాల నుంచి బాధితులు తరలివచ్చి తమ విన్నపాలను అధికారులకు సమర్పించారు. మొదటి రోజు మొత్తం 9 ఫిర్యాదులు అందగా.. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 7, మున్సిపల్ శాఖకు 1, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఒక అర్జీ వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డిమాట్లాడుతూ.. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకే ప్రజావాణిని డివిజన్ స్థాయికి విస్తరించినట్లు తెలిపారు. అధికారులు తమ శాఖలకు వచ్చే ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిత్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకూడదని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఇకపై ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండిమధ్యాహ్నం 1:30 గంటల వరకు ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులైన జిల్లా పంచాయతీ అధికారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, వ్యవసాయ,విద్యుత్, శిశు సంక్షేమ, ఆర్ అండ్ బి, హౌసింగ్, సహకార శాఖల అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.&హెచ్.ఓ. జైపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డి.ఈ.ఈ. ఎం. సత్యనారాయణ, వివిధ మండలాల తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో బిజెపి శ్రేణుల సంబరాల ర్యాలీ

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** పట్టణంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఘనంగా గెలుపు సంబరాలు నిర్వహించబడినవి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ విజయదుందుభి సాధించిన సందర్భంగా, జహీరాబాద్ బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం పట్టణంలో శ్రేణులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి, టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు విజయ్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్, బిజెపి నాయకులు సుదీర్, బండారి రమేష్ రెడ్డి, బంటు విశ్వనాథ్, దుర్గయ్య పాల్గొన్నారు.అలాగే బీజేపీ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రావణ్, అదేవిధంగా నాయకులు రాఘవేందర్, అరుణ్ కుమార్ నాయక్, సురేష్, పూరి సోమ, అనిల్, బండి వెంకట్ విశ్వనాథ్ యాదవ్, రాయిపల్లి సునీల్, ప్రభాకర్ రెడ్డి, అక్షయ్ దేశ్పాండే, విజయరామ రెడ్డి, నరేష్ పాటిల్, శ్రీనివాస్ సాబ్నే, శివపూజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు..





# ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజా వాయిస్ /మంచిర్యాల** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత తాలూకా కేంద్రం దోమకొండ కాంగ్రెస్కు కంచుకోట

- నూతన సారథి ఆశ బోయిన శ్రీనివాస్కు అభినందన

**ప్రజా వాయిస్ దోమకొండ**/పాత తాలూకా కేంద్రమైన దోమకొండ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని నూతన సారథి శ్రీనివాస్ మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ దోమకొండ సారథులు పార్టీ బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ దిశా నిర్దేశం చేశారు.సోమవారం హైదరాబాదులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నివాసంలో కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నూతన మండల అధ్యక్షులకు సూచించారు. ప్రతి గ్రామంలో పర్యటిస్తూ మండల కమిటీలను పునర్వ్యవస్థీకరించి పార్టీ కార్యకలాపాలను విస్తరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, నూతన మండల అధ్యక్షులు పాత రాజు, ఆశబోయిన శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, నోషిలాల్, మాజీ మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి, సుతారి రమేష్, కౌన్సిలర్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ తీర్మల్ గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి, సర్పంచులు ఐరేణి నర్సయ్య, సదర్ నాయక్, అనిల్, సంతోష్ రెడ్డి, సంతోష్ భూక్యా, స్వామి, రావుల వినోద ప్రభాకర్, మల్లేష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.సీనియర్ నాయకులు భూమాగౌడ్, సుదర్శన్, అబ్రబోయిన స్వామి, లింబాద్రి, భాశెట్టి నాగన్న, శంకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తమిళనాడులో టివికే విజయ్ గెలుపు

**దళిత సంఘాల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు**



**ప్రజా వాయిస్ వరంగల్ (నెక్కొండ):**
తమిళనాడులో దళిత జాతి బిడ్డ విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకె) పార్టీ అత్యధిక ఎమ్మెల్యే సీట్లు గెలిచి విజయకేతనం ఎగిరేసిన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి విజయకేతన సంబరాలు చేసుకున్నారు అనంతరం ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాట్లాడుతూ విజయ్ దళపతి గెలుపు దళిత బహుజన గెలుపుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెరియర్ రామస్వామి జ్యోతిరావు పూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని మనువాదాన్ని చీల్చి చెండాడి ఈరోజు విజయకేతనం ఎగరవేసిన విజయ్ దళపతిని ఆదర్శంగా తీసుకొని చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కందిక చెన్నకేశవులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి మహేష్, ఎమ్మార్పీఎస్(టిఎస్)నియోజకవర్గ ఇన్చార్జి వడ్డూరి కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు ఈదునూరి శివాజీ తో పాటుగా మండల ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను వారం రోజుల్లో పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ప్రజావాణి కార్యక్రమానికి 143 వినతులు**



**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలను వివరించగా, కలెక్టర్ సంబంధిత అంశాలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, వారం వారీగా వినతులను పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఎక్కువ సంఖ్యలో వినతులు వచ్చే శాఖలు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కారం చూపాలని తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మొత్తం 143 వినతులను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులను అభినందించిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదా రావు

**ప్రజా వాయిస్/మునగాల :**



మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని మంద కరుణ , కాంపాటి ఇశీదు, కల్పన, నెమ్మది మనోజ్, గోపీచంద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు శాలువాలు తో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భవిష్యత్తులో బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మరియు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంకి వార్డు నెంబర్ బండారు రామకృష్ణ, నెమ్మది వెంకటేశ్వర్లు, కొమ్ము నరేందర్, సోమ పంగు వెంకటేష్, మంద వీరబాబు, నెమ్మది ముత్తయ్య, ఇంజమూరి సూర్య ప్రకాష్, కత్తి లింగమ్మ, కొమ్ము నాగమ్మ, నెమ్మది గురవమ్మ పాల్గొన్నారు.

## అరెస్టులతో మా గొంతు నొక్కలేరు"

**- దగాపడ్డ రైతుల పక్షాన పోరాటానికి అరెస్టులా?**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్**

**ప్రజావాయిస్/తాండూరు:**



వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో సోమవారం రైతు వారోత్సవ కార్యక్రమం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యట ఉండటంతో ముందస్తుగా పోలీసులు బీజేపీ రాష్ట్ర నాయకుడు యు. రమేష్ కుమార్ తో పాటు కౌన్సిలర్లు నాగారం మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, అంతరం కిరణ్ ,రజిని లను ముందస్తుగా అరెస్టు చేశారు. కుటుంబ శుభకార్యం జరుగుతున్న సమయంలోనే, తన స్వగ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న రమేష్ కుమార్‌ను కూడా ఉదయం 6 గంటల ప్రాంతంలో పెద్దేముల్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యు. రమేష్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందనీ అన్నారు. కానీ మంత్రులు జిల్లాకు వస్తున్నారంటే ముందే మమ్మల్ని అరెస్టు చేయించడం దుర్మార్గ రాజకీయానికి నిదర్శనం" అని అన్నారు.రైతు సమస్యలపై గళం విప్పితే అరెస్టులా? చేస్తారా అని ప్రశ్నించారు.రైతు వారోత్సవాలు ఎవరి కోసం నిర్వహిస్తున్నారని,రూ.2 లక్షల రుణమాఫీ అమలు కాలేదని, రైతు భరోసా అందడం లేదని, గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.మంత్రులను నిలదీయాలనే ఉద్దేశంతోనే తమను అరెస్టు చేశారని ఆరోపించారు."మమ్మల్ని జైలులో పెట్టినా మా పోరాటం ఆగదుఅని అన్నారు .రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుంది. ముందస్తు అరెస్టులు చేయడం అంటేనే ప్రభుత్వం తన ఓటమిని ఒప్పుకున్నట్టే" అని అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**ప్రజా వాయిస్, నిర్మల్ జిల్లా**
వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు తీరును ఆయన పరిశీలించారు. కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ, ధాన్యం అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రైతులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిర్ణీత తేమశాతానికి రాగానే ధాన్యం తూకం వేసి, వెంటనే వరి ధాన్యాన్ని తరలించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ యంత్రం పనితీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు తమ ధాన్యాన్ని శుభ్రపరచి మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని వివరించారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీ కాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం : మంత్రి జూపల్లి

**సర్పంచు బండారి రాముడితో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి**

**చివరి ధన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తాం మంత్రి జూపల్లి**



**ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లా**
వనపర్తి జిల్లాపీపనగండ్ల మండల కల్వరాల గ్రామ పరిధిలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సర్పంచ్ బండారి రాముడు, మరియు పార్టీ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి మాట్లాడుతూ,,, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర ఏ విధంగా అయితే కల్పించిందో అదే విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటారకు 2387 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయల కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు మంత్రి జూపల్లి తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గింజ కూడా పక్కదారి పడితే ప్రతి ఒక్కరి పైన చర్యలు తప్పవు అని మంత్రి జూపల్లి అన్నారు మంత్రి. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు కాశీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, రమేష్ గౌడ్, ఎండి అఖిల్, శేఖర్, జుర్రు నరసింహ, బత్తుల రాముడు, రామచంద్రయ్య, రాజయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు మహిళా సమాఖ్య మహిళలు బుక్కు కీపర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని అవినీతి పథకంగా మార్చిన డిఆర్డీఏ పిడి విజయలక్ష్మిని బదిలీ చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**




**ప్రజా వాయిస్ నిర్మల్ జిల్లా**
నిర్మల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి లో ఫిర్యాదు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ అవినీతి చట్టంగా మార్చిన ఘనత డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి గారికి దక్కిందినీ ఉపాధి హామీ పథకంలో తీవ్రమైన అవినీతి చోటు చేసుకుందని గతంలో వారానికి 100 రూపాయలు వసూలు చేసినటువంటి ఉపాధి హామీ సిబ్బంది, ఈ సంవత్సరం వారానికి 300 రూపాయలు వసూలు చేస్తున్నారు. కొన్ని గ్రామాలలోఈ తంతు కొనసాగుతున్నది. లక్ష్మణ్ చందా మండలంలోని పిచార, వద్యాల్ గ్రామాలలో అవినీతి కొనసాగుతుందని దీనిపై విచారణ జరిపి లక్ష్మణ్ చందా మండల ఏపీఓ, పిచార, వద్యాల్ గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని ఈ గ్రామాలలో జరిగిన పనులను తనిఖీ చేయాలని పనిచేయకుండానే పనిచేసినట్లుగా నమోదు చేసుకుంటూ రోజుకు రెండుసార్లు ఫోటోలు దిగుతూ వెళ్తున్నటువంటి వ్యవహారం ఆ గ్రామాలలో ప్రజలందరికీ తెలిసి ఉన్నదని,ఉపాధిహామీ సిబ్బంది అవినీతి వ్యవహారాన్ని వెంటనే విచారణ జరుపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 తేదీ నాడు కలెక్టర్ గారిని ప్రత్యక్షంగా కలిసి మా సంఘము ఆధ్వర్యంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దీనిపై ఎలాంటి విచారణ చేయని కలెక్టర్ గారు బదిలీపై వెళ్లారు. ఇప్పుడున్న ప్రస్తుత కలెక్టర్ అయిన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ఉపాధి హామీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడినటువంటి ఉపాధి హామీ సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకొని డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి ను వెంటనే ఈ జిల్లా నుండి బదిలీ చేయాలని తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గా మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం .ఆలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర బిజెపి సర్కార్ తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని ,ఉపాధి హామీలో రోజు కూలి రూపాయలు 800 రూపాయలు పెంచాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు గడ్డపార ,తట్ట, పారా కొనుగోలు చేసి ఇవ్వాలని బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం,,జిల్లా కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న, నాయకులు పానుగంటి నరేష్ ,బి ప్రసాద్ ,పుట్టి సాగర్ లు పాల్గొన్నారు .

## రైతు వారోత్సవం కార్యక్రమములో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి..

**వ్యవసాయ భూములలో మట్టి నమూనాలు ఏవిధంగా సేకరించాలో రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖా అధికారులు**

**భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేసిన అధికారులు**




**ప్రజా వాయిస్ వరంగల్ (వర్ధన్నపేట):**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో నీ ఆరు రైతువేదికలలో నిర్వహించిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల కార్యక్రమాలు చేపట్టారు...వర్ధన్నపేట రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. రైతుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి అధికారులు అవగాహన కల్పించారు. మట్టి నమూనాలను సరైన విధంగా ఎలా సేకరించాలి, ఎప్పుడు సేకరించాలి, ఏ ప్రాంతాల నుండి తీసుకోవాలి వంటి ముఖ్యమైన అంశాలను వ్యవసాయ అధికారులు వివరిస్తూ, ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార పరీక్షల ద్వారా నేలలో పోషకాలు ఎంతమేర ఉన్నాయో తెలుసుకుని, తగిన ఎరువుల వినియోగం ద్వారా దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు.ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున సాయిల్ శాంపిల్ వాలంటీర్లను నియమించినట్లు అధికారులు తెలియజేశారు. ఈ వాలంటీర్లు రైతుల పొలాల నుండి మట్టి నమూనాలను సేకరించి, పరీక్షలకు పంపించి, రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తారని పేర్కొన్నారు.అదేవిధంగా భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్డుల ద్వారా రైతులు తమ భూమి ఆరోగ్య స్థితిని తెలుసుకొని, పంటల ఎంపిక మరియు ఎరువుల వినియోగంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ మాలోతు దేవేందర్,వ్యవసాయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో యువకుడు మృతి

**ప్రజా వాయిస్- వనపర్తి జిల్లా**



వనపర్తి జిల్లాపీపనగండ్ల గ్రామానికి చెందిన కుమ్మరి బాలస్వామి కుమారుడు అయిన కుమ్మరి బొడ్డుపల్లి మురళీ వయసు (45) పశువులను మేపుటకు వెళ్లి ఎండ దెబ్బకు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం సోమవారం ఉదయం సుమారు 05:30 గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి స్పృహతప్పి పడిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేర్పించగా వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్సకోసం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సలహా ఇచ్చారు.జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం సుమారు 08:30 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి నట్లు తెలిపారు.మురళి మృతికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

### చనిపోయిన హోం గార్డు కుటుంబానికి జిల్లా ఎస్పీ చేతుల మీద 30లక్షల చెక్కు అందజేత



**ప్రజా వాయిస్ నిర్మల్ జిల్లా**
నిర్మల్ జిల్లాలోని బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ అనే హోం గార్డు కొన్ని రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈ సందర్భంగా యాక్సిడెంటల్ బెనిఫిట్ స్కీమ్ కింద మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తన చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సంక్షేమం పట్ల ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం కొంతమేరకు ఆదరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీపీ చేతుల మీదుగా కోర్టు కానిస్టేబుల్‌కు రివార్డ్



**ప్రజావాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**
హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వంద కిలోల గంజాయి అక్రమ రవాణా పాల్పడుతతూ పోలీసులకు పట్టుబడిన ఐదుగురు నిందితులకు ఇరువై సంవత్సరాల జైలు శిక్ష పడటంలో ప్రతిభ కనబరిచిన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాంపెల్లి ఉమేష్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందిస్తూ నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు లభిస్తుందని సీపీ తెలిపారు.


## పోలీస్ గ్రీవెన్స్ డే ద్వారా సత్వర న్యాయం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ క్రైమ్/ ప్రజా వాయిస్:**
సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన దాదాపు 35 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు చట్టపరంగా త్వరితగతిన న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నేరుగా విని వాటికి త్వరిత పరిష్కారం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి పౌరుడు భయపడకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని, ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, న్యాయం మరియు వేగం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అలాగే, గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరుగుతుందని, ప్రజలతో సత్సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులపై నిర్దిష్ట గడువులో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా ల్యాదెళ్ల గ్రామ సర్పంచ్



**ప్రజా వాయిస్ హన్మకొండ /దామెర**
పరకాల నియోజకవర్గం దామెర మండలం ల్యాదెళ్ల గ్రామంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో గ్రామ ప్రజలు, ఏడుగురు వార్డు మెంబర్లు, మాల ధారణ వేసుకున్న ఆంజనేయ స్వాములు, భక్తిశ్రద్ధలతో ప్రజలందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకొని ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్న ప్రజల మనోభావాల మీద దెబ్బ కొట్టిన గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ప్రజలందరూ బ్రతిమాలిన కూడా లెక్కచేయకుండా మంకుపట్టు పట్టిన కాంగ్రెస్ రాజకీయ నాయకుడు గా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ తీరును తప్పు పడుతున్న జనాలు.. ప్రజా ఆమోదాన్ని వ్యతిరేకిస్తున్న గ్రామ సర్పంచ్ పై అసహనం వ్యక్తం చేస్తున్న ఆంజనేయ స్వామి భక్తులు సర్పంచ్ తీరును ఆక్షేపిస్తూ స్థానిక మండల తహసిల్దార్ కు విజ్ఞాపన పత్రాన్ని. స్థానిక పోలీస్ స్టేషన్లో విజ్ఞాపన ను సమర్పించుతూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు దయతో గ్రామ ప్రజల కోరిక మేరకు అనుమతించాలని కోరిన గ్రామ ప్రజలు మాలాధారణ వేసుకున్న ఆంజనేయ స్వాములు.

## ప్రజావాణి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి: కలెక్టర్ హరిత



**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, యం.డెవిడ్ కూడా పాల్గొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి – రెగ్యులర్, పొరుగు సేవలు, కాంట్రాక్టు తేడా లేకుండా – ఇళ్ల గణన స్వీయ నమోదు మే 10లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి, బెజ్జూరు, రెబ్బెన, పెంచికలపేట, కాగజ్‌నగర్ తదితర మండలాల నుండి రహదారి ఆక్రమణ, పట్టా భూమి వివాదాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రెవెన్యూ-అటవీ సంయుక్త సర్వే వంటి అనేక దరఖాస్తులు స్వీకరించారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే



**జూలూరుపాడు, ప్రజా వాయిస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలి విడత ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్ర మంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొన్నారు. మండల పరిధి పడమట నర్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని దండమెట్ట తండాకు చెందిన ఆంగోత్ వసంత కిషన్ దంపతుల ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెడుతోందని, రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మీ కుమారి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ అజయ్, కార్యదర్శి హారిక, మండల పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, డిసిసి కార్యదర్శి ఆర్కే నాయుడు, లేళ్ళ గోపాలరెడ్డి, లేళ్ళ అప్పిరెడ్డి, గోసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీకి మోక్షం ఎన్నడూ...?

**పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని కార్యదర్శి...**
**డ్రైనేజీ నుండి వచ్చే వాసనను భరించలేకపోతున్నాం...**
**అధికారి పని తీరు పై అగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు...**



**ప్రజా వాయిస్ బూర్గంపాడు**
బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ 6 వార్డ్ లో గత కొద్ది నెలలుగా డ్రైనేజీ సమస్య తీవ్ర రూపం దాల్చుతుంది. డ్రైనేజీ లో చెత్త, చెదారంతో పేరుకుపోయి పూర్తిగా మూసుకుపోవడం తో ఆ మురికి నీరు రోడ్లు మీద కి రావడం వల్ల దాని నుండి వచ్చే దుర్వాసనకు ఆ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ కాలనీ వాసులు సారపాక గ్రామ పంచాయతీ కార్యాలయం లో అనేక సార్లు డ్రైనేజీ సమస్య గురించి ఫిర్యాదు చేసినగాని కార్యదర్శి పటించుకోవడం లేదంటూ, అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే స్థానం లో నూతన డ్రైనేజీ నిర్మాణమైన చేపట్టి సమస్యను పరిష్కరించమని అడిగిన అధికారులు పటించుకోవడం లేదంటూ, స్థానికులు వారి గోడును వెళ్ళబుచ్చుకుంటున్నారు. గ్రామంలో ఉన్న పారిశుధ్య పనుల సమస్యల పరిష్కరించవలసిన పంచాయతీ కార్యదర్శులే ఈ రీతిగా వ్యవహారిస్తే ప్రజలు అనారోగ్యంపాలవుతారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించే దిశగా ద్రుష్టి సారించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## క్షుద్ర పూజలకు నిలయం
# పాకాల అభయారణ్యం..

**అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల విన్నపం**
**భయాందోళనలో పాకాల అందాలు వీక్షించడానికి వెళ్ళిన పర్యాటకులు..**



**ప్రజా వాయిస్ వరంగల్ (ఖానాపురం):**
వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల అభయారణ్యం పరిసర ప్రాంతాల్లో క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. మూడు నెలల క్రితం కూడా క్షుద్ర పూజలు జరిగినట్లు స్థానికులు గుర్తించారు. కాగా, ప్రస్తుతం మళ్లీ క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నట్లు అక్కడ తతంగం చూస్తే తెలుస్తోంది. చిన్న పిల్లలు వాడే కాటుక, దువ్వెన లాంటి కిట్ ఒకటి, కుంకుమ, నిమ్మకాయలు, కోడి సహా మరికొన్ని ఉండటం అనుమానాలకు తావిస్తోంది. కాగా పాకాల ప్రాంతంలో క్షుద్ర పూజలు ఎందుకోసం నిర్వహిస్తున్నారు. నిర్వహించేవారు స్థానికులా లేదా బయటి ప్రాంతం వ్యక్తులా.. ఈ పూజల వెనుక మర్మం ఏమిటి అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎండాకాలం కావడంతో చిన్న పిల్లలు, యువకులు పలు గ్రామాల నుండి ఈత కోసం పాకాల కాలువలకు రావడం సాధారణం. ఈ క్రమంలో క్షుద్ర పూజలు తరచుగా చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారుతోంది

**మూఢ నమ్మకాలే పెట్టుబడి..**
నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా గత కొన్ని నెలలుగా దోషాలు తొలగిస్తామని, పెళ్లి జరిగేలా చేస్తామని, సంతాన ప్రాప్తి కలిగిస్తామని కొందరు వ్యక్తులు పూజారుల అవతారం, కోయ దొరల అవతారంలో పదుల సంఖ్యలో తిరుగుతున్నారు. పూజల పేరిట వేల రూపాయలు పేద భక్తుల నుంచి వసూలు ఆరోపణలు సైతం చేస్తున్నట్లు వినపడుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత జనాలు కోరుతున్నారు.

# అర్హులైన పేదలకు అన్యాయం..!

**- తాండూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల డ్రా వివాదం**
**- ప్రైవేట్ ట్రస్ట్ నిర్వహించిన డ్రా రద్దు చేయాలి: బీజేపీ నేతల డిమాండ్**
**- కుట్రలో ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**- బీజేపీ నేతల డిమాండ్**



**ప్రజా వాయిస్/తాండూరు:**
తాండూరు పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుల పేరుతో ప్రైవేట్ ట్రస్ట్ నిర్వహించిన డ్రా పై వివాదం చెలరేగింది. ఈ డ్రాను తక్షణమే రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం తాండూరులోని బీజేపీ నాయకుడు యు. రమేష్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నేతలు మాట్లాడారు. తాండూరుకు చెందిన ఏస్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో, పేదలకు ప్రభుత్వం కేటాయించాల్సిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను "ఇందిరమ్మ ఇళ్లు" పేరుతో డ్రా నిర్వహించి, కొంతమందికి కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రక్రియలో అధికార యంత్రాంగం ఎవరూ పాల్గొనలేదని, పూర్తిగా అనధికారికంగా ఈ డ్రా నిర్వహించారని వారు ఆరోపించారు. ముఖ్యంగా ఒకే వర్గానికి చెందిన సుమారు 200 మందికి ఇళ్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డ్రాలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, అలాగే ఎమ్మెల్యే సోదరుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రోత్సహించారని ఆరోపించారు. ట్రస్ట్‌కు చెందిన వ్యక్తులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరేలా డ్రా నిర్వహించారని విమర్శించారు. దీంతో నిజమైన అర్హులైన పేదలకు ఇళ్లు దక్కే పరిస్థితి లేకుండా పోయిందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అనధికారిక డ్రాను వెంటనే రద్దు చేయాలని, ఇందులో భాగమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక ఈ కార్యక్రమంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ముందుగానే సమాచారం ఉందా అనే అనుమానం వ్యక్తం చేశారు. ట్రస్ట్ తరపున ఇన్విటేషన్ కార్డులు కూడా ప్రజాప్రతినిధులకు అందించడాన్ని వారు ప్రస్తావించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన నిజమైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇళ్ల కేటాయింపులు జరగాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో బాలేశ్వర్ గుప్తా, కృష్ణా ముదిరాజ్, భద్రేశ్వర్, అంతారం లలిత, సాహో శ్రీలత, రజిని, పటేల్ విజయ్, దోమ కృష్ణ, శాంతు కుమార్, రమేష్, కౌన్సిలర్లు నాగారం మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, అంతారం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**జిల్లా ఇంచార్జ్ ఐపీఎస్ వినీత్**



**ప్రజా వాయిస్.. వనపర్తి జిల్లా**
జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కలిసికట్టుగా ముందుకు రావాలని జిల్లా ఇంచార్జ్ ఐపీఎస్ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. బాల్యవివాహాలు చట్టపరంగా నిషేధించబడినవని, 18 సంవత్సరాల లోపు బాలికలు మరియు 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరపడం చట్ట ప్రకారం నేరమని స్పష్టం చేశారు. బాల్యవివాహాలు బాలల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా, వారి విద్యాభ్యాసాన్ని మధ్యలోనే నిలిపివేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికల భవిష్యత్తు, ఆర్థిక స్వావలంబన, ఆరోగ్య భద్రతపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిపారు. సమాజంలో అజ్ఞానం, సంప్రదాయాల పేరుతో ఇలాంటి ఘటనలు జరుగుతుండటం ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని బాల్యవివాహాలను నిరోధించడంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, తమపై బలవంతంగా వివాహం జరపడానికి ప్రయత్నిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బాల్యవివాహాల నిరోధానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు గమనించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్, డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, "బాల్యవివాహాలకు చెక్ బాలల భవిష్యత్తుకు సెక్యూర్" అనే సందేశాన్ని సమాజానికి అందించారు.

# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**రైతులకు నష్టం లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి.**
**ఉత్తమకుమార్ రెడ్డి**
**ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి.**
**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు**



**ప్రజా వాయిస్/మహబూబాబాద్ జిల్లా**
రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి పలువురు మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకాటి శ్రీహరి,ఐటీ,పరిశ్రమలు ఉ వాణిజ్యంశాఖల మంత్రి శ్రీధర్ బాబు, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిచే పరిస్థితులు ఏర్పడుతున్నందున రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వర్ష సూచనలు ఉన్నప్పుడల్లా వెంటనే రైతులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి వరకు వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులను ముందుగానే హెచ్చరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా టార్పాలిన్లు, గిడ్డంగి సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నప్పుడు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిట్టచివరి రైతు వరకూ న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు.రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల పాటు అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అన్ని జిల్లాల్లో ముందస్తు చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని, ధాన్యం, మొక్కజొన్న సహా ప్రతి రైతు ఉత్పత్తిని కొనుగోలు చేసి చిట్టచివరి రైతుకు కూడా న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ మే నెల ధాన్యం కొనుగోలుకు అత్యంత కీలకమని, అధికారులందరూ సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం గా పూర్తి చేయాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో గత రెండు సీజన్లతో పోలిస్తే అధికంగా ధాన్యం ఉత్పత్తి నమోదైనందున, కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని నిరంతరం సమీక్షిస్తూ పరిస్థితిని అదుపులో ఉంచాలని అన్నారు .కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఇంచార్జి మంత్రులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో కన్నం వేసిన కేటుగాళ్లు..

**పక్కా ప్లాన్‌తో పట్టుకున్న డీసీపీ బృందం!**



**ప్రజా వాయిస్ క్రైమ్/ మంచిర్యాల్**
మంచిర్యాల పట్టణంలో సంచలనం సృష్టించిన భారీ చోరీ కేసును రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు అత్యంత వేగంగా ఛేదించారు. గౌతమేశ్వర కాలనీలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఇంట్లో జరిగిన ఈ దొంగతనానికి సంబంధించి ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి, వారి నుంచి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు,?మంచిర్యాల పట్టణంలోని గౌతమేశ్వర కాలనీకి చెందిన ముదం నాగయ్య అనే రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, గత నెల 22వ తేదీన కుటుంబంతో కలిసి స్వగ్రామానికి వెళ్లారు. మరుసటి రోజు తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. బీరువాలోని సుమారు 311 గ్రాముల బంగారం, కిలో వెండి మరియు రూ. 1.50 లక్షల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు,కేసు తీవ్రతను దృష్ట్యా డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాశ్ గారి మార్గదర్శకత్వంలో ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సిసిటివి ఫుటేజ్ మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మంచిర్యాల బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు,అరెస్టయిన వారు మహారాష్ట్ర లోని చంద్రపూర్‌కు చెందిన అన్నదమ్ములు,ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల (26) – ప్రైవేట్ ఉద్యోగి.రెడ్డిమల్ల ఆకాష్ (28) – మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థి.విచారణలో నిందితులపై మహారాష్ట్రలోని చంద్రపూర్, నాగపూర్ ప్రాంతాల్లో ఇప్పటికే 12కు పైగా కేసులు ఉన్నట్లు తేలింది. అక్కడ పోలీసులు సులభంగా గుర్తిస్తారనే భయంతో, తెలంగాణాలో దొంగతనం చేస్తే దొరకమని భావించి ఈ నేరానికి పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారు, వేసవి సెలవుల దృష్ట్యా ప్రజలు ఊర్లకు వెళ్లేటప్పుడు నగదు, బంగారాన్ని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని, అలాగే పరిసరాల్లో అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం ?

**ప్రజావాణిలో బాధితులకు భరోసా కల్పించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**ప్రజావాయిస్, మెదక్**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా అధికారులను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెరిగిందని ఎస్పీ తెలిపారు.